శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౩.] రాజమహేంద్రవరము విజయసంవత్సర ఆషాఢమాసము. [సంచిక ౧

చింతామణి బహుమాననిర్ణయము.

చింతామణి బహుమానములకయి పంపఁబడిన పుస్తకములను పరిశీలించి బహుమాననిర్ణయము చేయుట కేర్పడిన మధ్యవర్తులు ముగ్గురును నేకాభిప్రాయము గలవారై మొదటిబహుమానమును ఖండవిల్లి రామచంద్రుఁడు గారికిని, రెండవబహుమానము తల్లాప్రగడ సూర్యనారాయణ గారికిని, ఇచ్చుటకు నిశ్చయము చేసినారు. బహుమానములు పడసిన గ్రంథములలో మొదటి దానిని ఈపత్రికయందు ప్రచురించుట కారంభించినాము. ఈగ్రంథము ముగిసిన తరువాత రెండవ గ్రంథమును బ్రకటింతుము. ఈగ్రంథములమీఁది యభిప్రాయములను దెలుపుచు బ్రహ్మశ్రీ వావిలాల వాసుదేవశాస్త్రిగారు వ్రాసిన పద్యముల నిందుక్రిందఁ బ్రచురించుచున్నాము —

ఉ. కూర్మిఁ దెలుంగుబాస నెసకొల్పుటకై వచన ప్రబంధముల్
ధార్మిక బుద్ధిరాణ్ణయ విదగ్ధులు న్యాపతి సుబ్బరావు గా
రూర్మిహృదాంతరంగిక రసోత్థముగా సమకూర్పఁ డెన్నఁ ద
న్నర్హతికిం గడంగిన ప్రణేతల వాక్యనిబంధనంబులన్
ధర్మవతీవిలాసకృతి తథ్యముగాఁ దగె నగ్రపూజనక్

క. రెండవ బహుమతికిం దగి। యుండును సంజీవరాయ సురుచం[illegible]
గొండాడఁ జొనుపుచున్నది। చండవిధంబున వివేకచంద్రోదయమే.

ఆ. వె. మొదటి తడవ గనుక మూఁడవకృతికిని। ధనికు లెవ్వ రెని తగినపూజ
చేయ మేలటంచుఁ జెప్పి మన్ననగోరు। వావిలాల వాసుదేవశాస్త్రి

SECOND YEAR'S CHINTAMANI PRIZES.

For the encouragement of Telugu authors, we offer
prizes in cash, called "Chintamani Prizes" the first of Rs1
nd the second of Rs75 for the best Telugu novelette u
e following conditions.

(1) It should not be less th... printed p...

i. e., about six forms of the Chintamani size.

(2) It should be written legibly on one side of the page only The plot should be interesting and natural and the style simple and flowing.

(3) It should reach the Editor of the Chintamani not later than the 1st March 1894

(4) Competitors should not write their name on the manuscript but should note on the top some identifying mark which should be explained in a covering letter giving their full address and agreeing to the conditions herein laid down.

(5) The results will, as far as practicable, be declared by the end of March and published in the Chintamani.

(6) The works for which prizes will be awarded, will become the property of the Chintamani, and the profits if any, realized by the sale of the books, will be utilized towards encouraging Telugu authors. All other manuscripts will be returned to the parties.

రెండవ సంవత్సరపు చింతామణి బహుమానములు.

తెలుఁగుభాష నభివృద్ధిచేయుటకును తద్గ్రంథకర్తలకు ప్రోత్సాహము కలిగించుటకును 'చింతామణి బహుమానము'లని రెంటిని ద్రవ్యరూపమున నేర్పరచినాము. అందు మొదటి బహుమానమును బడసినవారికి నూటయిరువది రూప్యంబులును రెండవబహుమానమునకు డెబ్బదియైదురూప్యంబులు నియ్యఁబడును. ఈబహుమానంబుల నందఁ బ్రయత్నించువారీక్రిందినిబంధనలకొడంబడి యొక 'వచన ప్రబంధము'ను వ్రాసియంపవలెను.

1 ప్రబంధము (Novelette) ముద్రితమయినప్పుడు చింతామణి పుటలవంటి 50 పుటలకు తక్కువ కాకుండవలెను.

2. ప్రబంధమును వ్రాయునప్పుడు స్ఫుటముగు విడియక్షరములతో కాకితమున కొకప్రక్కను మాత్రమే వ్రాసియంపవలెను. గ్రంథముయొక్క మూలకథ హృదయరంజకముగను స్వభావ విరుద్ధముగాకయు సులభశైలిగనుండవలెను. ...ంథము చింతామణి పత్రికాధిపతిగారికి 1894 సం॥ మార్చి నెల 1 ...గఁ జేరవలయును.

* గ్రంథములనంపువారు తమతమ నామంబులను గ్రంథముపయిని వ్రాయ రేదియో యొకగురుతు నా గ్రంథముయొక్క మొదటిపుటపయినుంచి దానిని తెలియఁజేయుటకుఁగాను వేఱొకయుత్తరమును వ్రాసి, అందు తమ నామంబులను పయినిబంధనల కొడంబడుచుండాము పంపిన గ్రంథనామమును దమ చిరునామాయును వ్రాసియంపవలెను.

5. పంపఁబడిన గ్రంథములలో హృద్యములగు వానిని రెంటినిగొని తత్ఫలితము నుసాధ్యమయినంతవఱకు మార్చినెల చింతామణి పత్రికలో ప్రచురింతుము

6 బహుమానము లియ్యఁబడిన గ్రంథములు చింతామణి సొత్తయి, వానినచ్చు వేయించి విక్రయించుటచే వచ్చులాభ మేదయిననుండిన నది గ్రంథకర్తలను ప్రోత్సాహ పరచుటకయి వినియోగింపఁబడును. బహుమానములు పడయని గ్రంథములు మరల వానికర్తల కంపఁబడును.

కృతి విమర్శనము.

1. ధ్రువచరిత్రము. యక్షగానము. వరగంటి శేషగిరిదాసు పంతులుగారి ప్రణీతము.

2. వికటవాదిచరిత్రమను దండధర విలాసము. యక్షగానము. వరగంటి శేషగిరిదాసు పుత్రులు నెల్లూరు నివాసులు వేంకటరమణదాసు పంతులుగారి ప్రణీతము.

3. ఉత్పల చంపక వృత్తమాలికా రాఘవశతకము—వరగంటి వేంకటరమణదాసు పంతులుగారి ప్రణీతము— రోజుఖుర్దు తిరుమలరావుగారిచే ప్రకటింపఁబడినది.

ఈమూఁడు పొత్తములును భక్తిరసప్రధానములైనవి. అక్కడక్కడ గ్రామ్యపదములున్నను, కవితాధార బాగుగనున్నది. మృదుమధురశైలితో వ్రాయఁబడినవి. వేంకటరమణదాసు పంతులుగారి శైలిని కనపర్చుటకు వారి శతకములోనుండి రెండుపద్యముల నీక్రింద నుదాహరించుచున్నాము.—

ఉ. భారమువోఁచెనయ్య, భవబాధల కేనిఁకతాళనయ్య, సం
సారపయోధినీదుటకు శక్యమటయ్య, కృపాంబురాశివై
పారములేని దుఃఖములు పాయఁగఁజేయఁగదయ్య మ్రొక్కెదన్
నేరములెన్నినన్ నిలువనేర్తురె దేవతలైన రాఘవా. ౧౭.

చ. జరిగెడు కాలమందు కనుసన్నలనా నెటువంటి కార్యముల్
పరువుకు హానియైన తఱిఁబల్కరు బ్రహ్మకునైన నెవ్వరున్
స్థిరమని నమ్మరాదు బహుశీఘ్రముగా సిరివచ్చుఁబోవు నీ
కరుణగలంత కాలమును గాంచనమౌ శిలయైన రాఘవా.

ఏలూరిలో ప్రకటింపఁబడుచున్న ఈక్రింది పత్రికలు మా కార్యస్థానమునకు కొంతకాలమునుండి వచ్చుచున్నవి.

౧ లావర్తమాని — పక్షపత్రిక. పుస్తకరూపమున సత్తిరాజు సీతారామయ్య గారిచే ఏలూరులోఁ బ్రచురింపఁబడుచున్నది. సంవత్సరపు చందా అయిదురూపాయలు. ఇందు క్రిమినల్ సివిల్ సంబంధమయిన తీర్పులు, పౌండుఆక్టు, ఇతరవ్యవహార సంబంధమయిన యంశములు, ప్రచురింపఁబడుచున్నవి. ఎవరిస్వాతంత్ర్యములును హక్కులును వారికి తెలిసినఁగాని ధైర్యస్థైర్యములు కలుగవు. అధికారులనిన భయపడుటకు ముఖ్యమయిన కారణము అజ్ఞానము—అట్టి అజ్ఞానమును పోఁగొట్టుటకు కొంతవరకీపత్రిక సహకారి దీనినిచిరాయువునుగాఁజేసి ప్రతిగ్రామమువారు తెప్పించుకొందురని నమ్ముచున్నాము.

౨. దేశోపకారి.—నాలుగుపుటలుగల వారపత్రిక. ఏలూరు సంవత్సరమునకు చందా అంచెకూలితోడ రు ౧-౮-౦. దీనిని కూడ సత్తిరాజు సీతారామయ్యగారే ప్రకటించుచున్నారు. పండితపామరులకు హృద్యమగునటుల సమస్యలు, శ్లోకములు, చమత్కారపద్యములు, ఉపన్యాసములు, మొదలగువానితోడఁగూడ వృత్తాంతములు మొదలగునవి ప్రచురించుచు పత్రిక వెలువడుచున్నది. ఇట్టి తెలుఁగు వార్తాపత్రికలకు విశేషజనులుచందాదారులుగా చేరినఁగానివానిపొట్ట అనిపోసికొనుటయే దుర్లభము

3. జ్ఞానోదయము —ఎనిమిది పుటలుగల పక్షపత్రిక. ఏలూరు —అంచెకూలితోడ సంవత్సరపు చందా రు ౨-౮-౦.

ఈవార్తాపత్రిక మ-రా-రా. దాసు శ్రీరాములు పంతులుగారి కొమాళ్ళు దాసు కేశవరావు పంతులుగారిచే ఏలూరులో ప్రచురింపఁబడుచున్నది— ఇ జనోపయుక్తములయిన యంశములను, తెలిసికొనఁదగిన వృత్తాంతములను, సలక్షణమయిన సులభశైలిలో ప్రకటించుచున్నారు. ఇందుఁ బ్రచురింపఁబడుచున్న కృషి శాస్త్రవిషయములు, వాణిజ్యవిషయములు, రాజ్యాంగవిషయము స్వస్థానవిషయములు మొదలయినవి శ్లాఘాపాత్రములుగానున్నవి. దీని గుణ కచదివిన తెలియును. ఈపత్రికను ప్రతిగ్రామమువారును తెప్పించి చది ని నమ్ముచున్నాము ఇదివిశేషశ్రద్ధతో ననేకవార్తాపత్రికలు గ్రంథములు చూ వ్రాయఁబడుచున్నది. దీనినామము సార్థకము. ఇపుడుండిన పూనికతో జ్ఞాన మును వృద్ధిచేయుచు పత్రికాధిపతులు చిరకాలము నడుపుదురనినమ్ముచున్నా

శాసనములు.

పూర్వము మన దేశము నేలిన స్వదేశ ప్రభువులను గురించి గాని యప్పటి జనుల స్థితిగతులను తెలుపునట్టి గాని చరిత్రము లిప్పుడేమియు లేవు. ఆయా రాజులకు కృతియియ్యఁబడిన గ్రంథములలో కృతినాయకుల వంశములు కొంతవరకు వర్ణింపఁబడినవిగాని యా రాజుల కాలనిర్ణయము గాని వారు చేసిన కార్యములు గాని సవిస్తరముగాఁ జెప్పఁబడియుండ లేదు. ఏయే దేశము నేయే కాలమందు ఏయే ప్రభువు పరిపాలించినాఁడో తెలిసికొనవలెనన్న యెడల నందుకా యా రాజుల కాలమందు పుట్టిన శాసనములే ముఖ్యాధారములుగా నున్నవి. శాసనములలో కొన్ని రాగిపటముల మీఁదను కొన్ని శిలలమీఁదను వ్రాయఁబడియున్నవి. రాగిశాసనములు కొన్ని అక్కడక్కడ గృహస్థుల యిండ్లలో నున్నవి. కొన్ని భూస్థాపితములైయుండి యిండ్లు కట్టుకొనుటకు పునాదులు త్రవ్వినప్పుడు గాని, పొలములు దున్నినప్పుడు గాని కనఁబడినవి. కనఁబడనవి యింక నెన్ని యెక్కడనున్నది చెప్పుటకు శక్యముగాదు. శిలాశాసనములు తరుచుగా దేవాలయములలోను కోటలలోను ఉండును. ఇట్టి శాసనములు దక్షిణ హిందూస్థానము దెక్కడ నేవియున్నది విమర్శించుటకు ౧౮౭౭ సంవత్సరములో చెన్నపట్టణపు దొరతనమువా రిప్పుడు బళ్లారి కలెక్టరుగానున్న రాబర్టు స్యూయల్ దొరవారిని నియమించిరి. ఆయా మండలముల కలెక్టర్ల మూలముగా నాయన చాలదూరము పరిశీలించి తమకు తెలిసినంతవరకు ప్రసిడెన్సీలోనుండు శాసనముల లిస్టునొకదానిని ప్రచురించుటయే కాక వానినిఁబట్టి దక్షిణ హిందూస్థానములో నప్పుడప్పుడు రాజ్యము చేసిన రాజులనుగురించి సంగ్రహముగా నొక వ్యాసము వ్రాసియున్నారు. కాని యీ చరిత్రము సమగ్రము కాదు. ఇటీవలె స్యూయలుదొరగారు కనిపెట్టిన శాసనములను పరిశీలించి ప్రచురించుటకు నొక శాసనశోధకుని (Epigraphist) గవర్నమెంటువా రేర్పరచియున్నారు. ఆయన కొన్ని దినములలో స్వల్పసంఖ్యగల శాసనములను మాత్రమే నేటివరకు నచ్చువేయించియున్నారు. ఒక్కఁడే శాసనముల నన్నిటిని పరిశీలించి ప్రచురించవలె నన్నచో బహుకాలము పట్టునుగనుక ఆయనకుతోడుగా దేశస్థులును ఈవిషయములో పనిచేసిన బాగుగనుండును.

ఇదివరలో ప్రచురముకానట్టియు నాకులభించినట్టియు కొన్ని శాసనముల నీక్రిందఁ బొందుపరచినాను. వీనిలో మొదటిది తామ్రశాసనము. సుమారు ముప్పది సంవత్సరముల క్రిందట గోదావరిజిల్లా, అమలాపురము తాలూకాలోని తొత్తరమూడి

గ్రామములో నొకగృహస్థుని నివేశనస్థలములో మట్టి త్రవ్వించుచుండగా భూమిలో దొరకినది. ఇది జవకట్టిన మూడు రాగిరేకులమీద రెండువైపులను వ్రాయఁబడియున్నది. ఎడమచివరను రంధ్రములుండి వానిలోనుండి యొక రాగికంకణము గ్రుచ్చఁబడియున్నది. కంకణముమీఁదను నందివిగ్రహము కలదు. భాష సంస్కృతము లిపి తెలుఁగు. ఈలిపికిని ఇప్పుడు వాడుకలలోనున్న తెలుఁగులిపికిని భేదములు కొన్ని గలవు. కొంచెము పరిశ్రమ చేసినపిదప యవి సుగ్రాహ్యములగును. ఈశాసనములో శాలివాహన శకము ౧౩౩౩వ సంవత్సరమగు ఖరనామసంవత్సర కార్తిక శు ౧౫ నాడు అప్పుడు రాజమహేంద్రవరము నేలుచుండిన కాటయ వేమారెడ్డి తనభార్యయగు మల్లమ్మ పేరుపెట్టి కోనసీమలో వృద్ధగౌతమీ తీరమందు ముక్తేశ్వరసన్నిధానములో మల్లవరమను నొకయగ్రహారమును చేసి కాశ్యపగోత్రుఁడును, అప్పయారాధ్యుని మనుమఁడును, అహోబలుని కొడుకును, నిత్యాన్నప్రదాతయు నగు నృసింహశాస్త్రుల కిచ్చినట్లు కనఁబడుచున్నది.

ఈ మల్లవరగ్రామము మొదటినుండి బేచిరాకుగానున్నను సర్కారు లెక్కలలో ప్రత్యేకగ్రామముగా వ్రాయబడుచువచ్చి సుమారు ముప్పది సంవత్సరముల క్రిందట జరిగిన "సర్వే"లో అములాపురము తాలూకాలోని తొత్తరమూడి గ్రామములో కలిపివేయఁబడినది. ఇప్పటికి నాగ్రామములో మల్లవరపు పొలములని వాడుక కలదు. ఈపొలములన్నియు కాశ్యపగోత్రులగు కప్పగంతులవారివిగా నున్నవి. మల్లవరము ప్రత్యేకగ్రామముగా నుండుకాలములో నాయుగారి మిరాశీయుద్యోగము లన్నియు కప్పగంతులవారి కుటుంబములో నుండునవి. దీనిఁబట్టి యిప్పటి మండూకప్లుతమువారు మొదటి యగ్రహారికుఁడగు నృసింహశాస్త్రి వంశములోనివారని యూహింపవచ్చును.

ఈశాసనమునుబట్టి కొండవీటిరాజులలో నొకఁడగు వేమారెడ్డికి అనపోతరెడ్డి, అనవేమరెడ్డియును నిద్దరుకొడుకులనియు అనపోతరెడ్డికి కుమారగిరి వేమారెడ్డి కుమారుఁడనియు ఈకుమారగిరి వేమారెడ్డి రాజ్యమునకు వచ్చినపిదప తనతోఁబుట్టు పెనిమిటియు మంత్రియునైన కాటయవేమారెడ్డికి రాజమహేంద్రవరపు రాజ్యమును బహుమతి చేసినట్లును కనఁబడుచున్నది. శాలివాహనశకము ౧౩౩౩వ సంవత్సరములో కుమారగిరి వేమారెడ్డి కొండవీడులో రాజ్యము చేయుచున్నట్లు స్వ్యూయల్ గారి శాసనపుస్తకములో చెప్పఁబడియున్నది. ఈసంగతియే ఈనడుమ గోదావరి జిల్లా కలెక్టరువారు గవర్నమెంటు శాసన పరిశోధకునకు పంపించిన "ఇమ్మిడిలంక" శాసనమువలన సూచింపఁబడుచున్నది. ఇమ్మిడిలంక శాసనములో శాలివా

ాన శకము ౧౩౩౦ సంవత్సరములో అప్పుడు కొండవీడులో రాజ్యము చేయుచున్న ్న వేమారెడ్డి ఇమ్మిడిమంత్రికి అమలాపురము తాలూకాలో వానపల్లి గ్రామ సమీపమందు ఇమ్మిడిలంకయను నొకయగ్రహారము చేసియిచ్చినట్లు చెప్పఁబడి యున్నది. ఈరెంటినిఁబట్టిచూడఁగా రాజమహేంద్రవరపురాజ్యము కొండవీడు రాజ్యమునుండి శాలివాహనశకము ౧౩౩౦వ సంవత్సరముతరువాత విడిపోయినట్లు స్పష్టపడుచున్నది. దీనికిని ఈవిషయమును తన యాంధ్రకవిజీవితములలో బ్రహ్మశ్రీ ందుకూరి వీరేశలింగముగారు వ్రాసిన దానికిని భేదముకనఁబడుచున్నది.

ఇమ్మిడిలంక శాసనములో అనపోతవేమారెడ్డి తండ్రియైన వేమారెడ్డి తండ్రి ోలయవేమారెడ్డి యయినట్లు వ్రాయఁబడియున్నది.

మల్లవరపుశాసనములోను ఇమ్మిడిలంకశాసనములోను పోలయవేముని కొడుకు ు వేమారెడ్డి శ్రీశైలములో పాతాళగంగకు సోపానములు కట్టించినట్లు చెప్పఁబడియున్నది. ఈసోపానములు మరియొకరిచే కట్టించఁబడినట్లు కర్నూలుజిల్లా మ్యాన్యుల్‌లో నరహరిసెట్టి గోపాలకృష్ణమ్మసెట్టిగారు వ్రాసినవ్రాతయొక్క సత్యాసత్యము ు విచారణీయములు. మల్లవరమునకు పేరొసఁగిన మల్లమ్మగారె రాజమహేంద్రవర ్లో మార్కండేయుని యాలయము కట్టించినట్లు మల్లవరముశాసనములో వ్రాయఁ ని. దీని కనుగుణముగా సంవత్సరము వేసి యొకశాసనము మార్కండేయా ములోనున్నదని స్యూయలుగారు వ్రాసినారుగాని ఆశాసనమును నేను చూడ

౨, ౩, ౪ శాసనములు అనంతపురము జిల్లాలోని గుత్తిలోనుండు కొండకోటలో మీఁద వ్రాయఁబడియున్నవి. ఈకోట కృష్ణదేవరాయల కాలమందు మొదట ఁబడినట్లును విజయనగరము సంస్థానము అంతరించిన కొంతకాలమునకు వచ్చిన రాఘరావు అను మహారాష్ట్ర ప్రభువుల కాలమందు బలపరచఁబడినట్లును, స్తుశకము ౧౭౭౬వ సంవత్సరములో తొమ్మిదిమాసములు ముట్టడివేసి మహిసూరు ంరుఁడు హాయిదరాలిని పట్టుకొనినట్లును, మూడవ మహిసూరుయుద్ధము ముగిసిన వప టిప్పుసుల్తాను నుండి తాము జయించిన దేశమును బ్రిటీషు దొరతనమువారు, హారాష్ట్రప్రభువులు, హయిదరాబాదు నైజాము, పంచుకొనుటలో కోటతోఁ ాడ ఈదేశము నైజామునకు వచ్చినట్లును, ౧౮౦౦ సంవత్సరములో నైజాము వ బ్రిటీషుదొరతనమువారి కియ్యఁబడినట్లును కెల్సాలుదొరవారు వ్రాసిన బళ్లారి మ్యాయలులో చెప్పఁబడియున్నది. ఈకోట గుత్తికి పూర్వభాగమందుండు నా ొండలు కలిపి కట్టఁబడినది. రాతితోను, సున్నముతోను, ఇటుకలతోను కట్టఁ

బడిన కోటగోడ యిప్పటికిని అచ్ఛిద్రముగా నున్నది. దీనినికట్టుట కెన్నిలక్ష రూపాయలు పట్టియుండునో యిప్పుడు చెప్పుటకు శక్యముకాదు. గుత్తి గ్రామములో సుమారు సగము కోటయావరణలో చేరియున్నది. కోటలోచేరిన నాలుగు కొండలలో నొకటి భూమిమీఁద సుమారు వేయి అడుగులెత్తుగా నున్నది దీనిమీఁదనె రాజనగరులును, సేనానివాసములును కట్టఁబడినవి. అవి యిప్పుడు పాడుపడియున్నవి. కోటవెలుపలనుండి కొండమీఁది నగరునకు పోవుదారిలో పది నాలుగు ద్వారములున్నవి. వానిలో నెనిమిదవ ద్వారమందు శిలామంటపము కలదు ఈమంటపములో నెడమవయిపున నొక స్తంభముమీఁద రెండవశాసనమును, కుడివయిపున మరియొక స్తంభమున మూడవశాసనమును చెక్కఁబడియున్నవి. నాలుగవ శాసనము దుర్గముయొక్క శిఖరమందు దక్షిణభాగమున బట్టబయల చెక్కఁబడియున్నది. రెండవశాసనములో రామదేవరాయలవారు రాజ్యము చేయుచున్న కాలములో ప్రభవసంవత్సర ఫాల్గుణమాసమందు బరివోలి తిరువేగళనాథ రాజుగారి నారాయణయను నొకనికి గుత్తికి సమీపమందున్న తురుకపల్లెయను గ్రామము దానము చేసినట్లున్నది తురుకపల్లెయను గ్రామము నేటికిని కలదుగాని యదియుపహారముగా జరుగుటలేదు. శాలివాహనశకము ౧౬వ శతాబ్దములో ప్రభవ సంవత్సరమునకు సరియయిన ౧౫౪౯వ సంవత్సరమువరకు రామదేవరాయలు రాజ్యము చేసినట్లు స్యూయలుగారి పుస్తకములో వ్రాయఁబడియున్నది. ఈరామదేవరాయలు కృష్ణదేవరాయల కల్లుఁడని చెప్పుదురు.

మూఁడవశాసనములో కొన్నిభాగములు స్పష్టముగా తెలిసిన దానినిఁ చూడఁగా శ్రీరంగరాయల కాలములో స్వభానుసంవత్సర ఆశ్వయుజశుద్ధ పౌర్ణమి నాడు గుత్తిచెరువుక్రిందను తిరుమలరాయ సముద్రమను చెరువుక్రిందనున్న కొన్ని పల్లపుభూములు ఒకరికి దానమియ్యఁబడినట్లు కనఁబడుచున్నవి స్వభానుసంవత్సరమునకు సరియగు శాలివాహన శకము ౧౫౦౫వ సంవత్సరములో శ్రీరంగరాయలు రాజ్యము చేసినట్లు స్యూయలుగారు కనిపెట్టిన మరికొన్ని శాసనములలో చెప్పఁబడియున్నది. ఈశాసనములు స్యూయలుగారి పుస్తకములలో సూచింపఁబడియుండలేదు. నాలుగవశాసనము సంస్కృతభాషలో వ్రాయఁబడియున్న లిపి తెనుఁగు. దీనిలో గుత్తికోట బుక్కరాయల రాజ్యములోనిదని వ్రాయఁబడినది. ఈబుక్కరాయలు కర్నాటరాజ్యము ప్రథమములో స్థాపించిన బుక్కరాయలు కాఁడయ్యు, నిటీవల కృష్ణదేవరాయల కాలములో గుత్తిదేశమును పాలించిన యొక సామంతరాజనియు స్యూయలుగా రభిప్రాయపడుచున్నారు. (సశేషము.)

పాంచాలీపరిణయము.

ప్రథమాశ్వాసము.

శా॥ శ్రీరంగేశుఁడు చంద్రపుష్కరిణికా భృంగీత సంగీత భం
గీ రమ్యశ్రుతికాత్మ నాభి భవభూగీతాశ్రయోత్కర్ణుఁ డ
ర్ణోరాశిప్రతిమాన సహ్యగిరి సూనుక్రోడ దృక్కర్ణ శ
య్యాభ్యర్ణంగ స్మకుటోపధానిత భుజుం డర్పించు మాకిష్టముల్.

మ॥ తన కోదండము గ్రుమ్మచేఁగా తనదానన్ ధట్టించి కట్టించెఁగా
తనచేతన్ వరమందు వానిశిరముల్ దండించెఁగా యున్మహీ
తనయేశుండన కారఘూర్ణము గుణస్తోత్యంబు గావించు భ
ర్గుని నిర్మత్సరు భక్తవత్సలుని చేర్కోఁ జెల్లుఁగా హరికిన్.

సీ॥ బంగరుబొజ్జ పల్కుబడిమైదలి పచ్చనిమేను తమ్మిపూ
సింగపుఁబీఁట తెల్లగరి చిన్నిపటాణి కడానివన్నె పుం
గొంగుల తంత్రి పాటుజొళుకుం దొలుకానుపు చాలుమోము జొ
క్కంగల వేల్పుమామకుఁ దనకుంగల యేండ్లోదవించుఁ గావుతన్.

ఒండమరదంబు పోవిడిచి యుక్కునఁ జక్కని మొక్కులీఁడనన్
రెండవకొమ్ము తొండమున నేర్పునమాటి మతంగశృంగ వే
దండములన్ గ్రహించి తనదాసుల కీఁబరికించి హస్తిమ
స్త్రుండయి మాయబోయదొరకుం గొడుకై తగువేల్పుఁ గొల్చెదన్.

~~యిలా~~ యాచన్నదోయి జోడనిపాదములపై చెనా వీణ చెలియనిల్ప
నిరుగరంబులమొక్కి యెత్తిమీటినమీఁదఁ జేవ్రేయసన్నుతుల్ చేసెననఁగ
వల్లకిపల్కుల్లసిల్ల నిర్వురమొక్కఁడైయున్న జోడెవ్వరన్నజాడ
తాగాత్రలాలనా భోగంబుగావింపఁ దానమానంబుల తేనెగురియ
డాలునకు డాలుచెల్లుగాఁ జాలుకంపి।తమునఁ గంపితమయ్యె విధాతృశిరము
రాగమున రాగమబ్బెఁగా స్రష్టకనఁగ। వీణవాయించు కల్యాణి వాణిఁగొల్తు.

మాసఖులు వ్యాసనాకుజ। భాసశ్రీహర్ష బాణ భారవి కాళి
దాస భవభూతిమాఘ మ।హాసంస్కృతకవి కవిత్రయాంధ్రికవుల్.

ప్రబలమతిన్నుతింతుఁ బ్రతిభాకృతిభాషిత భారతీశులన్
గబళిత సర్వదర్శనులఁ గావ్యచమత్కృతి కాళిదాసులన్

నిబిడతపోవిలాసులఁ దృణీకృతవాదులఁ గాకమాని రం
మ బుధవిధుఁ బ్రబోధసుధి మత్ప్రపితామహులన్ బితామహుల్.

క॥ కుకవి తన కవితసకలము। సుకరంబనుచుండు బుధులు శోధింపమిచే
ముకురము గన్నప్పుడేకదా। మొకముకురూపము సురూపమును నేర్పడుటల్

వ॥ అని యిష్టదేవతానుతియు శిష్టకవి నమస్కృతియు దుష్టకవి నిరాకృతియు
గావించి పాంచాలీపరిణయ ప్రబంధ నిబంధనంబునకు సమకట్టియున్న సమయం
బున.

చ॥ తలగడగా నమర్చుకొని దక్షిణపాణిని జానువంటఁగా
నలవడఁజాపుకొన్న పెఱహస్తముచే నితఁడింతనాఁడె నన్
బలువిడిఁ బాడసేర్చునని పాదములొత్తు రమాత్తమల్ వినన్
దలకడఁబాటమెచ్చుచును నారదుఁడెప్పుడు వేల్పుపోల్పుగన్.

మ॥ కలలోనంగరుణించి నన్నుఁబలికెం గప్రేతుఁ గోదండహ
స్తలతాకృష్ట ధనుఃప్రకాండ విగళద్ఘాగాళ సారాప్పుతో
జ్జ్వలహాధుర్య నిదానచూడ్క్కడుత నాంచారరా రదాచ్ఛాదనం
చలవిచ్ఛేదన సాధుసీధు సముదంచద్దంత బాహ్వైఖరిన్.

క॥ పాంచాలిపరిణయుకవి। పంచాస్య భవత్ప్రబంధపదసంబంధ
ప్రాంచనము సహ్యాత్క్కవి రాట్కాంచనము సహ్య ద్విరేభ కాంచనము సుమీ

గీ॥ అల్లసానివాని యల్లికబిగిసొంపు। ముక్కుతిమ్మనార్య ముద్దుఁబలుకు
బాండురంగసుకవి పద్యంబుహాదువును। గాకమాని రాయ నీకె కలదు.

క॥ అంచితమతి కృతినీవొన। రించినకృతి ద్రౌపదీపరిణయము మాక
ర్పించుము తెనుంగుఁగవిత విరించివిభువిఁ గాకమాని శ్రీమూర్తికవీ. —

క॥ అనినన్ మేల్కాంచి విరించన జనకఘనార్త కనక సంపాతవిలో
చన శోభాసంపాత। స్వయుకంపా కంపితాత్మ సంతాపుఁడనై.

ఉ॥ దొంగిలి యర్థరాత్రమున దొంగరడిప్పాడియూళువారికై
బంగరుగిన్నెఁదెచ్చిన కృపానిధి యంత్యజు దాసరిన్ స్వకీ
యాంగముఁజేర్చు రంగపతి యంగజుతండ్రి మదీయకావ్య సా
రంగ విలోచనామణికిఁ బ్రాణవిభుండఁటు భాగ్యమెట్టిదో.

క॥ అర్కకులభాతి నవరస। గర్భిత సందర్భలహరిఁ గరఁగని భూభృ
న్నిర్భాగ్యుల కిత్తురె వైదర్భి నిర్భీకపాంక దర్పితకవితల్.

వ॥ అని నిర్యోగించి యుద్దేవతాపురందరునకుఁ గాపురంబై ధరాపురంధ్రికి నూ

రంబై యసదృంగస్పురంబువకుఁ గొప్పైరయై యపరిమితఘనపురంబైన శ్రీరంగ
పురం బభినుతించెద.

సీ॥ ద్వితిజరాజనుజాత దేవపూజాగృహం బుభయ సహ్యాత్మజా భ్యుదయభూమి
భక్తాంఘ్రిరేణుభాగ్యభక్తిము క్తిపదంబు మునివాహనాభీష్ట ... దాయి
తిరుమంగయక్కృత ప్రథితసప్తసాలంబు చంద్రపుష్కరిణికా పన్మసీమ
ధర్మవర్మాది భూధవ తపఃఫలరాశి కౌశికసత్యభాగ్యస్మరణము
కుంరితాన్యోప కరసోత్కంఠవస్య! శరరకలకంఠ మపరవైకుంఠమనద
మొత్తపుబిడారుమునుంగిటిమొదటివేల్పు! గొంగదారప్రమాఁకటులరు శ్రీరంగములరు.

లయగ్రాహి.

అంగము త్రివేదికి మృదంగము కళానటికి సింగము మదాధికకురంగముల కెల్లన్
శృంగము శుభాద్రికిఁ దరంగము యశోబ్ధికిఁ బతంగము ప్రకల్పిత భుజంగముల కెల్లన్
సంగము సుఖోన్నతికి భృంగము వనావనికిభంగము రిపుద్విపతురంగముల కెల్లన్
రంగము విభూతికి మతంగము గజాళికిశతాంగము మురారికి సిరంగము దలంపన్.

క॥ నింగిఁ బొరలే కవేరజ మునింగిసిరంగని సేవ చేసి యా
పొంగలి మద్దమింగి విభుపుష్కరిణీజలమాని మానితో
త్తుంగ తరూత్తమోపవనిదూటి సిరంగములోన నున్నవాఁ
డెంగను నాయుటంకు టకటాంకుపురంబున కాపురంబులన్.

ఆ॥ శ్రీరంగమున కధిపతి! సారంగము రంగశాయి సారంగమద
శ్రీరంగన్నిటలాంగుఁడు! దోరంగద ఝణఝణత్కృతుల సిరులొసఁగున్.

సీ॥ శేషాచలాధీశ భీషణనిశ్వాస మాతరిశ్వగ్లాని మాన్పికొనఁగ
నాహోబలాహార్య కాహూకరస్తభ సంభవోద్గత శిఖాశ్రమము దీఱ
సింహాద్రి దైతేయ సంహారసమయోద్ధ దృష్టిదంష్ట్రానల సృష్టి తొలఁగ
హస్తిశైలాజ ప్రశస్త హోమానుహూతాశ జాతాపఘన ఘనౌష్ణ్యంబు దీఱ
నుభయ సహ్యాద్భవా మధ్యమోర్విఁ జేరి! గాడ్పు వలిబిండి పాన్పుపైఁ గడమపడక
పవ్వళించిన శ్రీరంగభర్తకర్త! చల్లఁగాఁ జూడఁ జెల్లదె యెల్లజనుల.

సీ॥ అప్పుదిద్దినవాని యటులు వేగినదాఁక బొమ్మలాటలుగన్న భోగిపగిది
మధుమాసగమన తామ్యన్మానసుని నూడ్కి వాసిగా నాఁకొన్న వానికరణి
స్వసమానుహృద్వినాశ శ్రోత్ర విధమునఁ జారణా న్మోదరం భరనిమూఢి
బహుకాలకృతశిరో భ్యంగసంగ తుభంగి బహువధూరతితాంతభావుభాతి

నుభయసహ్యాద్ధ్వామధ్యమొదవెనంచు। నిమురవాసమొదలే వేదాంకన్ దొకువుమన్న
పూర్ణకరుణామృతముచల్లు భోగిభోగ। భాగవిశ్రాంతు శ్రీరంగపతిఁదలఁతు.

మ॥ కటిచక్రంబు గళంబుకంబువు ధనుఃకాండంబు భ్రూవల్లికా
తటి రోమావళితలంబు ఖడ్గము భుజాద్వంద్వంబు దండంబు నె
ప్పటికిన్ బ్రోవఁగ వందిబృందముల నేర్పాటొప్పఁగాఁ జేయు ముం
గిటి రంగన్నిధి రంగభర్త నితరుల్ కీర్తింపఁగా నేర్తురే.

ఉ॥ ఎన్నఁడు సహ్యభూభవన మించుకఁ గాంచుట తానమాడుటెం
కెన్నఁడు సప్తసాలగమనేప్సితమెన్నఁడు గారుడధ్వజ
ప్రోన్నతిఁ జూచి యడ్డపడఁబోవుట యెన్నఁడు పన్నగేంద్ర శా
యి న్నినువేఁడుటెన్నఁడొకొ యిందిరమందిరు రంగమందిరున్.

ఉ॥ ఉండిన శేషశైలమున నుండుట చక్కన కాకయున్న వే
దండ నగప్రకాండపతి దండనయుండుట లెస్స యట్లుగా
కుండినఁ గుండలీంద్ర శయనోపరిశాయి నినున్ భజించి నీ
యుండిన యుంపటుల్ సుఖములంద్రు రమావిభు రంగవల్లభున్.

సీ॥ రావణకుంభకర్ణ ద్విషేంద్రములకు సింగంపు వేయి మారంగశాయి
తెంకలపంకాంధ మింకింపఁదగు పొంకపుం గన్నుదోయి మారంగశాయి
కన్నబిడ్డల రేవఁ గాంచిశీకులఁ బ్రోవ బంగారుతాయి మారంగశాయి
వడవడిషిల్ల గీర్లడియ నికిడ సాధునింగూడు రేయి మారంగశాయి
నింగితజ్ఞులపాయి మారంగశాయి। మంగయబలూఁతచేయి మారంగశాయి
యంగదభృత్తానుయాయి మారంగశాయి। భృంగసంకాశకాయి మారంగశాయి

సీ॥ పాఁపపూపాన్పుపైఁ బవళింతగన్నవాఁ డడియని ప్రోల్లోగంబయినవాఁ
తలగడసొంపుగా వలచేయిడినవాఁడు తొడఁజాచు నెడమకేల్కడిమివాఁడు
పుడమిలచ్చియునొత్తు నడుగుఁదమ్ములవాఁడు పడమటితలయుంపిఁ బరగువాఁడు
జేజేతపసిపాట చెవిసోఁకవినువాఁడు తాతపొక్కిటిచక్కిఁ దనరువాఁడు
మీఁటిగుడికోట లేడింటమెలఁగువాఁడు। గాడ్పుకడలికవాఁకయగడ్తవాఁడు
తొంటికబ్బంపు మొదటిపల్కింటివాఁడు। కలఁకగడకొత్తు మాపాలఁగల్గినాఁడు.

క॥ ఏతాదృగ్వృతికంబుధి। జాతాదృక్పంకజాత శాతద్యుతికిన్
వాతాహతిజాతాంబు। వ్రాతస్రోతస్వినీ నివాసక్షితికిన్.

క॥ పంకజగేహగృహికిన్। గుంకుమ సంకుమదపంక ఘుమఘుమిత హిమై
ణాంకసుపరిమళిత విమా। నాంక బహిర్ష్ఠిత మంటపాంగణమహికిన్.

క॥ శ్వసనగ్రసనవ్యసనా । భ్యసనామితకిసలరసన పర్యంకునకున్
వసనాధ్యసనత్యసనా । ధ్యసనకృతిస్థైర్యసూర్య పర్యంకునకున్.

క॥ సంసారరిరంసారస । హంసాంవమేఘునకు ఘృణామోఘునకున్
కంసాసురహింసా భర । శంసాభరణునకు భక్తజన శరణునకున్.

క॥ కౌస్తుభమణి ఘృణిఘుసృణ పయస్స్తోమీకృత భుజాంతరాంతద్యుతికిన్
నిస్తుల పటీభృతికిన్ । కస్తూరీరంగపతికిఁ గమనాకృతికిన్.

వ॥ అర్పితంబుగా నాయొనర్పంబూనిన పాంచాలీ పరిణయంబునకుఁ గథాక్రమం
బెట్టిదనిన.

క॥ ఆయాజ్ఞసేనతనయా । జాయాకళ్యాణకథలు జనమేజయ భూ
నాయకుఁ డడిగిన వైశం । పాయనుఁ డిట్లనియె సదసద్భావా ప్రౌఢిన్.

క॥ పాంచాలదేశమున రా । జించుం గాంపిల్యపురము నిజసౌధశిఖా
కాంచనఘట ఘట్టనగళి । తాంచితరవిసేమి నిశ్చయదవ్రపంబై.

క॥ పాంచాలరాజధానీ । పంచజనుల్ ధీప్రపంచ పంచేషుగురూ
దంచితమంచిక లాహవ । పంచముఖుల్ భూవిభవ పంచాస్యులహో.

సీ॥ అచటి ప్రాజ్ఞుల కమర్త్యాచార్యుఁ డజ్ఞాతగణితి పత్రికవ్రాసి పంపి తెలియు
అచటి రాజనివాస మస్త్రాసనాభ్యాస భాగ్యంబునకుఁ గాచు భాగ్యవుండు
అచటి కోమటుల యశోధ్యత్యుఁ డవసరంబై యాప్పపదియైనులడుగఁ బంపు
అచటి రెడ్డికామాళ్ళధల హాలాయుధపాణి నాఁగునకడుగు ధాన్యంబుకొంత
అచటి యొకపాటిదొర మదహస్తులకును । నొత్తుగున్నలు దిక్కులమత్తకరులు
అచటి లేరాచలాయంపు టులఁతిలేజి । కింత రెండవతరబడి యింద్రహయము.

కొండలుశ్రక్కలించుకొని కుండలవంచినజాడ జాఱఁగా
నుండుమదప్రకాండమున పయోనిధిదాఁటి విరోధిఁదర్పయః
కాండము తొండమ్ముంగొని తగన్నగఁజిమ్ముచు బైటపైచు వే
దండములుండుఁ గొండలవిధంబున నెప్పుడు నప్పురంబునన్.

కటకక్షోణి తురంగసంఘములకున్ గంజాప్రతేజీల కు
త్కటవాదం బొదవంగమీకునడ మీకా నిబ్బరంపంగ మె
న్నటికిన్ వేరని పోరుదీర్ప నడుమం దాముండి యింద్రాశ్వముల్
నటనల్ సేరిచెఁ గానిచోఁ గను జెటుల్ ధారాధరత్వోన్నతుల్.

॥ చూడఁ జూడ నాయూరముల్ గులుకు రాజుల్ రాజమార్గంబులం
గూడంగూడ విరాళిఁ జేల్చిన లతాంగుల్ తల్లతాంగుల్ కడుం

బాడంబాడ మనంబులేఁదగిన సమ్యగ్గాయనగ్రామణుల్
వాడవ్వాడ గణింపనొప్పుదురు తేవల్ గుప్ప నాపోలెలునన్.

శా॥ కాంపిల్యప్రమదామణుల్ మణిశిలాకారూపరేఖాకళల్
శపాల్లి మతల్లి కాతను శిరీషల్ పూర్ణిమాసక్తన
క్తంపాకంప పరంపరాద వదనల్ తారుణ్య నైపుణ్య సూ
ర్యంపశ్యద్ధ్రుళిమధ్యకార్శ్య లఖిలశ్యామాభిరామాకృతుల్.

క॥ అమ్మేటికోట పట్టుం।గొమ్మయగుం బాడవునకుఁ గొమ్మలపై లేఁ
గొమ్మలజేజేమ్రాఁకుల। కొమ్మలకొననున్న విరులకోఁతలె గుఱుతుల్.

క॥ ఆప్రోలు చెప్పనొప్పగు। వప్రోలూఖలఖలారి వరధాన్యహతి
క్షిప్రకర ముసలవిసరా।బ్జ ప్రద్యోతన కులాధిపప్రకరంబై.

చ॥ ద్రుపదుఁడు రాజు తత్పురికిఁ దుంవిలధృత్య ధరీకృతామర
ద్రుపదుఁడు సత్రకర్మద విరోధిశిరోధి మణీఘృణిస్ఫుర
ద్విపదుఁడు చక్రవాళ పరివేష్టిత భూభువనార్థి సైంధవ
ద్విపదుఁడు శాశ్వతాత్మ శమభిద్విపదుండు నృపాలమాత్రుఁడే

క॥ ద్రోణాచార్యుల సమర।క్షోణిని నిర్జించునట్టి సుతు వాసవభూ
పాణిగ్రహణార్హం గ।ళ్యాణిఁ దనూజాతఁ గాంతునని యత్నఁడంతన్.

శా॥ గంగాతీరము చేరి యాద్రుపదభూకాంతుండు కాంతారవా
సుం గళ్యాణగుణాఘృణాబునిధి యాజుంగోరి యాచార్య వ
ర్యుం గావించి సమస్తసంయములు పేర్కోఁ బుత్రకామేష్టి చే
యంగా సాంగసమాహుతి గ్రహింశమరా నాహోమకుండంబునన్.

శా॥ జ్వాలాభీల విశాలదేహుఁడు మహాచాపాసి భాస్వత్కిరీ
టాలంకారుఁడు వర్మధారుఁడు శతాంగారూఢుఁడై పుత్రుఁడ
క్కీలింబోలి జనించె వెంటనె మృగాక్షీరత్న మత్యుల్లస
ద్బాలేందూపమ ఫాల బాలవికసత్పద్మాస్య జన్మింపఁగన్.

క॥ ఇంచినవేడుక నపుడుద।యించిన సుతకృష్ణ సుతుఁడు ధృష్టద్యుమ్నుం
డంచు నశరీరవాణి వి।రించిసముల్ మెచ్చ నుచ్చరించె నిజేచ్ఛన్.

గీ॥ యజ్ఞహుతవహ్ని జనియించు యాజ్ఞసేని।సంజకడమబ్బు నడుచక్కిఁ జంద్ర
చిగురుక్రొమ్మావిచేరిన చిన్నిచిలుక। నిచ్చలపుఁ గెంపుతాళితోఁ బచ్చవోలె.

క॥ ఆక్షితిపతి యాజునకున్। దక్షిణధేనువుల లక్షదయ చేసి ప్రజన్
రక్షించి సుతులనిద్దఱ। వీక్షించి ప్రమోదలహరి విహరించె రహిన్.

శా॥ భూవిఖ్యాతముగా మఖాగ్నిముఖ సంపూర్ణోదయా కోకిలా
దేవీగర్భ సుధార్ణవామృత సముద్రీ నిద్ర వొమ్మంచు హే
లావైభూపల సౌధవీథికల జోలల్పాడి యాడింతు రా
లావణ్యాంబునిధుల్ వధూమణులు తొట్లంబెట్టి రాజాత్మజన్.

గీ॥ కోకిలావెంటయ్యగిపించు కుచములించు। కోకిలాదేవి మధుమత్తకోకిలాను
లాప ద్రుపద వధూటీలలామ యొక్క। నాఁటఁ బెంచుకుమారులఁ బూటఁబెంచె.

క॥ ప్రాయంజదువన్ గేయము। జేయతఁజేయంగ సాము చేయన్ ఖండా
ప్రేయన్ హయమెక్క నుపా। ధ్యాయులకడ బాల్యమున నె ద్రౌపది నేర్చెన్.

ఉ॥ ఏయఁగ తోరమార్గణము లివ్వలికవ్వలి కద్రిదూయఁగా
ప్రేయు ధరాస్థలిన్ సబిళి వెంటనె గాంగఝురంబు లేవఁగాఁ
జేయును నుగ్గునూఁచములు చెట్టును జట్టును గొట్టి బిట్టుగా
నాయసలాయసప్రభవుఁ డాయన యౌవనగర్వసంపదన్.

క॥ అచ్చిన్ని చెలువ దాఁగన। ముచ్చిళ్ళను నాల్గుకంబములయాటలు మే
ల్మచ్చులును గచ్చకాయలు। నచ్చిన గండ్లాట సరివయస్యలతోడన్.

గీ॥ మూఁగుఁ బేంట్లన ముంగురుల్ ముడికిఁగూడ। లేఁగుఁబండ్లన బొమ్మ నరేఁగునట్టి
లేఁగుచములాడుపోఁడిమితోఁ గుమారి। గోఁగుఁగామవిధంబునఁ గొంతయొదిగె.

బోక్కపుఁగట్టుగట్టి పిరిమట్టుగఁ బుట్టముఁజుట్టి చూచితా
గ్రక్కునఁ బైటవైచుఁ బ్రజగన్గొన ముంగిటికేఁగి దాదిచా
టక్కడఁగోరు నాత్మపతి యర్జునుఁ డౌననఁబోయి శీర్షముం
జక్కగవాంచు నిందుముఖి శైశవయౌవన సంధిసంధిలన్.

[illegible]త్రామల్లెమొగ్గలయి చూపఱకున్ బదరీఫలంబులై
చిక్కని పోకలై విరులచెండ్లయి నిద్దపునిమ్మపండులై
చక్కని బొంగరమ్ములయి జక్కవలై యుపరంజిబిందెలై
ముక్కలు నిక్కి పిక్కటిలె ముద్దియకుం జనుగబ్బి గుబ్బలుల్.

జిగిలోజిగి మొగమునకున్। బిగిలోబిగి చన్నుఁగవకుఁ బేదటికములోఁ
దగుపేదటికము నడుమున। కిగురుంబోడికి వయోమహిమ వహికెక్కెన్.

॥ కన్నులు విప్పులై నగుమొగంబునకుం దగు వన్నె దెచ్చె నున్
జన్నులు గొప్పలై యురము చక్కికి వన్నియ దెచ్చెఁ బెన్నెరుల్
వన్నియ దెచ్చె సోగలయి వాటపు వెన్నునకుం గటీతటం
బున్నతిగాంచి కౌనన కహూయన వన్నియ దెచ్చె నిచ్చలున్.

సీ॥ కచపాళిరుచికేళి గప్పఁగప్పినయప్పుడె పికిలి జల్లివట్టించుకొనియె
జఘనభారము కొంతజనియించినప్పుడె రథమునకలఘు చక్రంబమర్చె
మందయానప్రౌఢి సందుగొన్నప్పుడె యంచతేజఁగట్టె శరదమునకు
గొప్పలు గుబ్బలైనప్పుడె జైత్రయాత్రకుఁ బూర్ణఘటము లెదుర్పడియెననియె
నింతిబామతీరుగనిన విల్లెక్కుపెట్టె। జూపుక్రొవ్వాఁడిదేటినఁ దూఁపుదొడిగెఁ
బంచబాణున కెటువంటిబలిమి యెంత। జయముగలిగించెఁ బాంచాలి జవ్వనంబు.

ఉ॥ సింగము లెన్నిపుణ్యములుచేసెనొ యేమితపంబుగాంచెనో
భృంగములుం గురంగములు నేసుకృతంబొనరించెనో నదీ
భంగములున్ భుజంగములు బాపురె ద్రౌపదియంగముల్ బలెన్
సంగతిగన్నవంకఁగడ చాలఁబ్రసిద్ధములయ్యె నిద్ధరన్.

శా॥ కాంపిల్యంబున కెంతకీర్తిగలిగెన్ గాండీవికెంతెచ్చె నై
లింపప్రస్తుత బాహుతేజమల కీలిజ్వాల కెంతయ్యె ని
ష్కంపప్రాభవ మెంతవార్తఁదగెఁ బాంచాలోర్వి కెంతర్హతన్
సంపాదించెను యజ్ఞసేనుఁడిఁక బాంచాలీ విలాసంబులన్.

క॥ ఈరీతి వయసువచ్చిన। నారీతిలకంబు శుభమునకుఁ గాంతేయుల్
రారే వత్తురు దామని। రారే రాయఁడు స్వయంవరము చాటించెన్.

ఉ॥ చాటినవార్త దిక్కులఁ బ్రసంగవినంబడినం గళింగ క
ర్ణాటకలాట భోట కరహాట వరాట వసుంధరాది రా
డ్ఘాటము హాటకప్రకట శాటికిరీట వినూత్నరత్నముల్
పాటిలఁదాల్చి రాఁదొడఁగెఁ బాటలగంధి వరించు నీట్పులన్.

సీ॥ కటకంబుచేరి కీకటభర్తపనిచెక్కడపుఁ జొక్కటపు మకుటంబుదాల్చె
మకుటంబుగాదని మగధనాథుఁడు ధగద్ధగలీను కుళ్ళాయి తగధరించెఁ
గుళ్ళాయిగాదని కొనచుంగుపిడుపుతో ధహాళాధిపతిచుట్టెఁ దగడ్డిపాగ
పాగగాదనుచు లంపాకపాలుఁడు గట్టెఁజెంగావి సరిగంచుజిగిరుమాలు
మజిరుమాలువుగాదని మత్స్యనేత। చెంపసిగఁ గెంపుతాయెతుం చేరుఁజేర్చె
గొరసిగమానిసెరి సేసకొప్పుఁబెట్టి। మొగిలిరేకులు ముడిచెఁ గాంభోజవిభుఁడ

సీ॥ భోటభూభుజుఁగాంచి లాటభర్త లలాటపట్టిఁ గప్రపుఁజుక్క బొట్టుపెట్టెఁ
జుక్కబొట్టుండంబు చూచికాదనితొఁచి రేఖమీఱ విభూతిరేఖదీర్చె
భూతియేతీరంచుఁ బోనిచ్చి పన్నీట నామంబుపదనిచ్చి నాభిఁదీర్చె
నాభినామముపుచ్చి శోభిల్లుమృగనాభి కలికపోలిక తిలకంబుదిద్దె
నీటుమీటాయెఁ బాంచాలినినువరించు। నంచురాకొట్టు దిట్టమోమట్టెచూచి
యట్టులైనను భట్టు నాకట్టువర్గ। మిక్కడనెయిత్తు ననుచు నీటెక్కునిలిగె.

[సశేషము.

శ్రీమతి సౌదామినిరాయి.

శ్రీమతి సౌదామినిరాయియను వంగదేశపు యువతి ౧౮౫౭వ సంవత్సరమున ఢక్కామండలములోని యొకగ్రామమునందు జన్మించెను. ఆమె చిన్నతనములో తాతగారియందు మిగుల ప్రేమగలదై తోడిబాలికలతో నాటపాటలయందుఁ గాలముగడుపక తాతగారియొద్దనే ప్రొద్దుపుచ్చుచుండెను. ఆమెకాకాలమందున్న చెలికత్తెలు మరణమువరకును ప్రాణసఖులుగానే యుండిరి. ఆమెకు తొమ్మిదిసంవత్సరములు ప్రాయమురాగానే తండ్రిగారు పండ్రెండేండ్ల వయస్సుగల బాబూ కేదారనాథరాయియను చిన్నవానికి నామెను వివాహముచేసెను. ఆచిన్నవాఁడు పాఠశాలయందు విద్యాభ్యాసముచేయు కాలమునందే రాజా రామమోహనరాయి, కేశవచంద్రసేను మొదలయిన ఘనులుపదేశించిన మతబోధనలయందు విశ్వాసము కలవాడై వారు స్థాపించిన బ్రహ్మమతము నవలంబించెను. అప్పుడు సౌదామినిరాయి వయసున చిన్నదయినను బుద్ధియందు పెద్దదయి తానును భర్తత్రొక్కిన మార్గముననే యనుసరించి సహధర్మచారిణియను నామమును సార్థకమగునట్లు ఆతనికి దోడ్పడి ప్రోత్సాహము కలిగించెను. ఆచిన్నదంపతు లప్పటినుండియు విగ్రహారాధనమును మాని ఈకాలపు హిందువులలో సర్వసాధారణముగానున్న మూఢా
మలను మూఢవ్రతములను విడిచి సర్వాంతర్యామియైన ఈశ్వరు నొక్కనినే
సికముగా నారాధింప నారంభించిరి. వారు లోలోపల నెట్టిపనులు చేసినను,
మ్మకములను కలిగియున్నను, పయికిమాత్ర మితరహిందువులు ధరించెడు బాహ్య
మములను ధరించి నటించుచు వచ్చినపక్షమున వారికి గులమువారిలో గౌరవ
మెంతమాత్రమును కెలుగకుండియుండును. అయినను పయికొకవిధమునను
ల మరియొక విధమునను నటించువారుకారు. అందుచేత కులమువారందఱును
ు మతభ్రష్టులను గాను నీచులను గాను జూచి నానావిధముల బాధింప మొదలు
రి. అంతేకాక బంధువుల ప్రోత్సాహముచేత చదువునిమిత్తము భర్తకియ్యఁ
చుండిన సొమ్ముసహితము తగ్గించివేయఁబడెను. ఆదంపతులందుకు భయపడి
త్సాహులయినవారు కారు. భర్త యొక రాజకీయ పాఠశాలలోఁ బ్రవేశించి
ఁడిపాటి విద్యార్థివేతనమును సంపాదించెను. భార్యయు దుర్భరమయిన గృహ
్య నిర్వహణభారమును వహించి యా యల్పాదాయముతోనే మితముగా
స్తవ్యయములను గడపి భర్తకుత్సాహభంగము కలుగకుండ కాపాడుచుండెను.
లు చిన్నతనమునుండియు భార్యలకు సద్విద్యను నేర్పి యుక్తసమయములో

సత్కార్యబీజములను వారి హృదయక్షేత్రములయందు నాటినపక్షమున, సౌదామిని వలెనే యిప్పటికాంతలు పలువురు భర్తలయందు బద్ధానురాగలయి వారు చేయఁ బూను సమస్తసత్కార్యములకును సహకారిణులయి కష్టకాలములయందు ధైర్యోత్సాహములను కలిగించుచు భార్యయు భర్తయు నేకదేహమన్న వాక్యమును సత్యము చేయుదురనుటకు సందియముండదు.

ఇట్టి సమయములో సౌదామిని మామగారు లోకాంతరగతుడాయెను. అప్పుడు కేదారనాథరాయలు తండ్రికి నుత్తరక్రియలు చేయవలసియుండెను. శాస్త్ర ప్రకారము శ్రాద్ధక్రియలన్నియు జరగనియెడల ప్రేతమునకు త్తరలోకములు రానేర వని హిందువుల నమ్మకము. విగ్రహారాధనము మొదలగునవి విడిచి పరిశుద్ధాస్తిక మత సిద్ధాంతములకు విరుద్ధముగా నుండనంతవరకు మాత్రమే కర్మ చేయవలెనని కేదార నాథరాయుల యభిప్రాయము. అట్లు చేయుటకు కులమువారును బంధువులును సమ్మ తింపక ఆచారప్రకారము సమస్తకర్మలును చేయకతప్పదని యాతనిని పలువిధముల నిర్బంధించిరి. సౌదామిని యొక్కతెమాత్రమే యాతనికి సహాయురాలుగా నుండె ను. ఆయన తనపూనికను వదలక పట్టుపట్టినప్పుడు బంధువులు మొదలగువార దౌర్జన్యముచేయుటకుఁ బ్రయత్నింపఁగా వారి దుష్ప్రయత్నములను తెలిసికొని సౌదామిని తనభర్తను అర్ధరాత్రమున గ్రామాంతరమునకుఁ బంపివేసి ఆయాపత్తి ను తప్పించెను. ఆయన పినతండ్రులు మొదలగువా రందుమీద మండిపడి భ తల్లిని తీసికొనిపోయి పోషించుకొనవలసినదని కేదారనాథునికి వ్రాసిరి. కుటు సొత్తునుండి నెలకెనిమిది రూపాయలు మాత్రమే వచ్చుచుండెను. అయినను ? మిని యాస్వల్పద్రవ్యముతోనే గోప్యముగా సంసారము జరపుచువచ్చెను గా కత్తానగరమునం దతనికి చదువు సాగలేదు. అందుచేత డక్కానగరమునకు కయి పోవలసినవారయిరి. అక్కడ భర్త శాస్త్రపాఠశాలలోఁ జదువు సౌదామిని యొక స్త్రీపాఠశాలలోఁ బ్రవేశించి విద్యఁగరచుచుండెను. విద్యావృద్ధినిఁ జూచి రాజప్రతినిధిగారు డాకానగరమునకు వచ్చినప్పు డ బాలికాపాఠశాలాధ్యక్షు లాయననుగూర్చిన స్వాగతపత్రికను చదువుటకీమె రచిరి. ఇవి ఆమెకు గష్టదినములే యైనను తరువాత మంచిదశనుపొంది సుఖమ వించుచుండిన కాలములో తనజీవితకాలములో నెల్లను మిక్కిలి సుఖప్రదముల దినములు చిన్నప్పటియవియేయని యామెభావించుచుండెను.

అటుతరువాత సౌదామినిభర్త యమ్. యే. పరీక్ష మొదలయినవానియ కృతార్థుఁడయి మంచిదశకు వచ్చెను. ఆమెకు శక్తిసామర్థ్యాదిగుణసంపన్నుల

పుత్రులును, పుత్రికలును జన్మించిరి. ఆమె కిహలోక సుఖములం దేమియు లోపము లేకుండ సర్వేశ్వరుఁడు సమస్తసాధనములను ప్రసాదించెను. ఆమెకు భర్తయందును సంతానమందును మితిలేని ప్రేమ కలదు. పరిచారకులు మొదలగువా రామెను తమ బహిఃప్రాణముగా జూచుకొని ప్రేమించుచుండిరి. ఎరిగియున్నంతవర కెల్లవారిచే గౌరవింపఁబడును సాధ్యమయినంతవరకు పరోపకారమును జేయుచు ప్రతిదినమును భర్తతోఁగూడ పరమేశ్వరుని ప్రార్థించుచు ఇహలోకయాత్రను నెమ్మదితోఁ గడపి ఈశ్వర సన్నిధానమున శాశ్వతానందము ననుభవించుటకయి యాపుణ్యాంగన నడివయఃకాలములోనే బంధుమిత్రాదుల నందరిని విడచి గడచిన సంవత్సరము జూలయి నెలలో నీశ్వరసాన్నిధ్యము నొందెను. ఈ వంగదేశపు యువతినిగూర్చి ప్రొఫెసరు మ్యాక్సుమల్లర్ దొరవారు "శనివారవిమర్శిని" (Saturday Review) యను పత్రికకు విశేషముగా వ్రాసియున్నారు. ఈమె సచ్చరిత్రము మిగుల శ్లాఘాపాత్రమనుట కింతయు సందియములేదు.

పండిత రామాభాయి సరస్వతి

తొల్లి యొకప్పు డొకద్విజోత్తముఁడు సకుటుంబముగాఁ దీర్థయాత్రలు సేవించుచు గంగసమీపమునకుం జని యప్పుణ్యనదియందు స్నానమాచరించుచుండ నొక సుందరమయిన పురుషుఁ డక్కడకే తెంచెను. ఆయన కులశీలాదికమును వినయ శాంతి సద్గుణములను బరిశీలించి మరునాఁ డాబ్రాహ్మణుఁడు తన చిన్నకొమార్తె నాయనకుఁ బరిణయముఁ జేసి, పత్నీసహితముగా స్వగ్రామమునకుఁ బోవ ననుజ్ఞ నొసఁగెను. కన్యాదాన జనిత సంతుష్టాంతరంగుఁడై దివ్యక్షేత్రములను సేవింపఁజనెను. ఇతఁడును దైవకృపచే గలిగిన నెదురుచూడని కళ్యాణమునకు మిగుల సంతసిల్లి తొమ్మిదియేఁడ్ల ప్రాయముగల తనభార్యను వెంటఁబెట్టుకొని తొంబది యామడల దూరమందున్న తనగృహమును జేరెను.

ఈ సుందర పురుషుఁడు పండితాగ్రగణ్యుఁడగు అనంతశాస్త్రిగారు. ఆయన ద్వితీయ భార్యయయిన బాలికావధూమణి రామాభాయి సరస్వతియొక్క పుణ్యజననియగు లక్ష్మీబాయి. ఈబ్రాహ్మణశిఖామణి పశ్చిమహిందూస్థానమందలి మంగుళూరు మండలస్థులు. బాల్యమునందు పునహాపట్టణమందుండి అప్పటి పీష్వాగారి ప్రియపడిత సంస్కృతవిద్యఁ గఱపుచున్న రామచంద్రశాస్త్రిలవారియొద్ద విద్యాభ్యాసమునకై నాయనతోఁగూడ నంతఃపురమునకుం బోవుచువచ్చెను. పీష్వాగారి

భార్య శ్రావ్యముగా సంస్కృతశ్లోకముల జదువుట జూచినప్పటినుండియు తనభార్య కూడ నట్లే విద్య నేర్చియుండవలెనను తలంపు అనంతశాస్త్రిగారికి దృఢముగా మనస్సున నాటియుండెను. ఆయనకు ౨౩ సంవత్సరములు ప్రాయమురాగానే విద్యాకృషిమాని గృహస్థాశ్రమమందుఁ బ్రవేశించుటకై స్వగ్రామమునకుఁబోయి తనప్రథమ భార్యకు విద్యనేర్పవలెనని ప్రయత్నించెనుగాని హిందూకుటుంబములయందలి యాచారప్రకార మాయునతల్లియు బంధువులును స్త్రీవిద్యకూడదని నిందించినందువను, తనభార్యకుఁగూడ నభిలాషలేని హేతువుచేతను అనంతశాస్త్రిగారు తమ యుద్యమమును మానవలసినవారైరి. ఈప్రకారము కొంతకాలము జరిగినవెనుక ఈయన ప్రథమభార్య సంతానవంతురాలై కాలవశమున పరలోకగతురాలాయెను. కాని కళత్రవిహీనుఁడయిన అనంతశాస్త్రిగారు తమపూర్వప్రయత్నమును మరువక ద్వితీయవివాహమయినతోడనే యీభార్యకు విద్యనేర్పవలెనని నిశ్చయించుకొనెను.

తొమ్మిదియేండ్ల ప్రాయముగల తనభార్యను స్వగృహమునకుఁ గొనిపోయి అనంతశాస్త్రిగారు తమతల్లికి నొప్పఁజెప్పి, సంస్కృత విద్యను చెప్పుటకుఁ బ్రారంభించెను. కాని వెనుకటివలెనే తనయింటియందలి పెద్దలు ఈశుభకార్యమునకు బ్రతిఘటించగా వేసారివేసారి స్వగృహమును విడిచి పడమటికనుమలయందలి గంగమల్ అరణ్యమునకుఁ దన పసిభార్యను గొంపోయి మొదటినాటి రాత్రి విలో బహిరంగమయిన స్థలములో నివసించెను. అప్పుడక్కడకు వ్యాఘ్రమొకటి బొబ్బలుపెట్ట నారంభించెను. ఈ పసిపిల్ల తన దూడిభగడా శరీరమందంతయు కప్పుకొని భయముతో వడకుచు పండుకొనెను. అరుణోదయమువరకు భర్తగ మేలుకొని యుండిరి. ఉదయమయినతోడనే వ్యాఘ్రముకూడ వెడలిపోయె. ఘాతుకమృగములు చుట్టుపట్లనుండి భయపెట్టుచు వచ్చినను భయమునకోర్చి భాయిగారు పాఠములునేర్చుకొనుచు, విద్యయందును వయస్సునందునుఁగూడ వృద్ధి నొందుచుండెను. ఆయడవిలో నొకకుటీరము వేసికొని కాపురము చేయుచుండగా నొకకొమారుడును, ఇద్దరు కొమార్తెలును వారికిఁ గలిగిరి. అనంతశాస్త్రు వారాపిల్లకును శిష్యులకును జదువుచెప్పుచువచ్చిరి. ౧౮౫౮వ సంవత్సరము ఏప్రి నెలలో రామాభాయి జననమొందినప్పుడు శిష్యవర్గమునకు పాఠములు యుండే అనంతశాస్త్రిగారి కాలమంతయు గడచుచుండుటవలన, రామా విద్యచెప్పుట కాయనకవకాశము లేక ఆకార్యమునకు భార్యను నియోగిం

[సశేషము.] ఆ. సుందర

శ్రీ వ్యాసేశ్వరాయనమః.

భామినీవిలాసమను నామాంతరముగల పండితరాజశతకము ప్రథమము.

తే॥గీ॥ శ్రీజగన్నాథ పండితరాజశతక। మాంధ్రమున ధారు కవిమండలాభివంద్య।
కీర్తిఘా నీశకేశిన కుర్తినిహిత। పర్వతాగస్త్య వామాంగ వ్యాసలింగ॥

తే॥గీ॥ ఫలవర రసాల చెసలు నీపరిమళముల। సురభిళమ్ములు; చూడ్కికి సొంపు నింపు।
దండదము, నైనమడివడనల్లుకొన్న। కరినహృదయంబు పరితాపకారణమయె॥ ౧॥

తే॥గీ॥ ప్రాయుదురు గాక పూవులు పటమునందుఁ। జిగకృతాభ్యాసపటుశిరుల్పిత కారు।
లిందుఁగొందఱు; వలపివి చెందుటెట్లు;। నీనియందు నళులు తేనె యాచుటెట్లు॥

తే॥ భ్రమణవేళను గకుబంతరాళమందుఁ। గంటె? కొండైన జవిగొంటె? వింటె? కలదె?।
తథ్యము వచింపు పక్షపాతమ్ము మాని;। జాజిపువుఁబోలు కుసుమమ్ము చంచరీక॥ ౩॥

తే॥గీ॥ అంబుజినిజన్మమేల హిమాంశుబింబ। మెప్పుడుఁ జూడఁగఁ గానమి, నిందుజన్మ।
మును ప్రయోజనశూన్యంబ ముదితసగని। జింగనుంగొను పున్నెంబుఁ జేసికొనమి॥

క॥ తిరుగుచు విరిగుత్తుల బంభరములు మూర్కొనవు గంధఫలి, యది కాదే।
సురభి; యవి ప్రేలపెఱుంగవె;। పరమేశ్వరునాజ్ఞ యెంత బలవత్తరమో॥ ౫॥

గొలకరికప్పలు గూయుచు। బలిసి యడసునీటు, చెసలు ప్రయ్యాలు వాఱన్;।
బలుకు మౌనమ్మువుల తలి। కుల రసముం గోలి పికము రుచిగాఁ జెవికిన్॥ ౬॥

మలయాచలమున జననము। గలిగిన పెనురెట్లు మంచిగంధపుఁ జెట్టౌ;।
నిల నంతస్సార విహీనులకు రసముపుట్టఁ జేయు నోములుగలవే॥ ౭॥

అలుకోడవు నలలబంతుల। జలనిధినీయ ఉపదేల చాలు నిసీ; నీ।
చెలియలికట్టను బాంధులు। తెలియఁగ నడుగుదురు బావితీఱని డప్పిన్॥ ౮॥

గీ॥ ఏలమాలత్తి కుందెడవే షడంఘ్రి। నను విడిచి యానుగవువిరి నంటుఁజెంద।
ననుచు; భువి నాల్గుకాళులనగును బశువు;। పదములాఱింట నది కాదె పశువు; నరయ॥

గీ॥ వారిధర చాతకార్భక వరము వారి। కణములే గోరిరాదు నీకడకు, వచ్చు।
ఘనత సరసత్వమున నతికాంతుఁ, గాక। యున్న, సారసనరసు లిందెన్నఁ లేవె॥

గీ॥ ఎఱుఁగదు మధువ్రతము దీనినెంతదనుకఁ। బారిజాతంబు, దీనికి భ్రాంతినంత।
దనుకఁ బ్రతికుంజమును బ్రతిధారుణీజ। మును బరిభ్రమియించు చేపనియనిశము॥

॥ ఫలచూడామణి చూత వెల్లయెడల న్యాసిల్ల జంబూఫల।
మ్ములు నల్లంబడె లజ్జ; కొబ్బరిఫలమ్ము ల్భీతినీరయ్యె లో।
పల వృక్షమ్ముల మీఁదనుండియును, గోపస్ఫూర్తి శూలాళి లో।
మ్ములఁ జెందె న్పనసమ్ము; దాడిమఫలమ్ము ల్వ్రక్కలయ్యె న్హృదిన్॥ ౧౨॥

చ॥ తొడిగిన నాఁటనుండియును దొంతరమొగ్గలు దేఁటు లెన్నఁడేన్।
విడిచెనె నిన్, ఫలమ్ములకు వెల్వలఁ గ్రుమ్మర నెట్లవయ్యెయో।
నుడువవదేమి చూచియు ననుగ్రహ మొప్పఁగ; మున్ను పుర్వులే।
ప్పుడుఁగనరావు; పండ్లయెడఁ బొందును; నీ తెలివేమి, చూత నీ॥ ౧౩॥

మ॥ హరి హస్తీంద్రము వచ్చి చిన్నఁగను రక్తాసిక్తము ల్ముత్యముల్।
పరిపక్వంబగు రేఁగుఁబండులనుచు న్భ్రాంత్యాదృతిం జెందుసుం।
దరి వానిం గొని వేఁగ వాఁగున విశుద్ధత్వంబు నొందించి యా।
పరమార్థంబు గ్రహించి పాఱనయిచు న్భాగ్యంబి వేమంచహా॥ ౧౪॥

మ॥ హరిణాను ల్పసు, లేమెఱుంగును గిరాతౌఘమ్ము మేమైత్రి, నా।
గరులిం దెవ్వరు రారు, నిర్విషయ సంగమ్ము ల్మనిస్వాంతముల్;।
హరిదంతమ్ములనెల్లఁ దావిపోగనే నామోదమందించు చీ।
తరువామూలముగాలు, నెవ్వరికి వృత్తాంతంబ దేఁ దెల్పుదున్॥ ౧౫॥

క॥ పలవించెదేల చంపక। యలి మలినాత్మకము నన్నునాదృతివిడెనం,।
చలరెడుగావుత మభినవ। జలధరహృద్యములు ముద్దుచానలయలకల్॥ ౧౬॥

చ॥ ఫులుఁగుల్మింటను బాతె నద్దెసలకున్, బుష్పంధయశ్రేణి చూ।
తలతొంత స్తుకావలిన్నిలిచె, మత్స్యంబో తటాకంబ నీ।
జలముల్తగ్గఁగ నాఁడునాఁటికిని గార్శ్యంబందుచున్, శోక వి।
హ్వాలమై యయ్యయొ యెంతకెంత దురవస్థాధీనత న్బూనునో॥ ౧౭॥

క॥ అపురపుర సకల విహగము। లవిరతము నిజేచ్ఛఁదిరిగి యలరన్, శుక నీ।
కవు పంజరమున బంధము। చెవికింపగు పలుకు తప్పచేత నెకట్టా॥ ౧౮॥

క॥ పలుతేనియ లొలికెడు పలు।కుల నేతుపు మేనిసొంపు గురుశీలము నా।
బలుచిలుకపిల్ల సుగుణ।మ్ములు ఫలహీనములు పిల్లిమందివి,యెల్లన్॥ ౧౯॥

ఉ॥ నీవుదరంబులో నిలుప నిల్చె సరోవర మీను, నిండినన్।
నీవు ప్రమోదమందెదఁ గదా నెమ్మది; నయ్యొ వినాశమంద నీ।
జీవనమద్దియు న్విహతజీవనమయ్యెడుగాని; యెవ్వనిన్।
గావుమటంచుఁ జేరికొనుఁగా దనకెచ్చట దేవురించెడిన్॥ ౨౦॥

మ॥ ఉడిగెన్నీవు భరింప నీమధుకరం బుద్యోగ మాత్మీయమున్,।
దడవాయెం; గనెఁ గాచ కాంచన సమత్వశ్లాఘ్య సద్బుద్ధి; యి।
ప్పుడు నీపూరక పోవ దైవమున, నీ పుష్పంధయమ్ము న్వనిన్।
వెడలు న్బొట్టకు నెట్టుచెట్టులకొహో వృక్షాగ్రణీ చూతమా॥ ౨౧॥

క॥ దళమగు దళములు ముదిసెను; ఫలములు వడగాలి నేలఁబడె; నీకరుణా।
బలమున, మాధవ చూతము। చెలఁగెన్నవయౌవనంపుఁ జెల్వున మరలన్॥ ౨౨॥

శా॥ పట్టెన్ జాలరిచేత గట్టిగను; దద్భ్రష్టంబుగా జాలమం।
దెట్టో గూలెను జేఁప పాపము; తదుత్సృష్టంబుగాఁ గుత్తుకన్।
బెట్టెన్మ్రింగను గొంగ, యెట్టులిడుమ ల్విచ్ఛిన్నమౌ, నొందుఁబోఁ।
బట్టుల్వచ్చి మఱొండు పక్వమయిన న్బ్రాగ్జన్మ దుష్కర్మముల్॥ ౨౩॥

శా॥ ఏలా బాంధవుఁడౌ సహస్రకిరణుం, డేలా సరోజేక్షణుం।
డేలా సారససౌధవాసిని రమాహేలావతీ తల్లజం,।
బేలా వారిజసంభవుం; డొకటి సద్వృత్తంబునౌ తమ్మికిన్।
బ్రాలేయంబునఁ గల్గునాపదను బాపన్లేదు వీరెవ్వరున్॥ ౨౪॥

చ॥ విడిచి పరాకు నాపలుకు విన్ముచెలీ నిముసంబు చాతకా;।
యడరెడు నింగిఁ బల్మొగుళ్ళు, లన్నియు నొక్కతెఱంగు గావుసూ;।
తడిపెడుకొన్ని వానలను ధారుణియెల్లను; గొన్నియూరకే।
నడిచెడు; గన్నయన్నిటికి నాలుకచాఁపకు విన్నఁబాటుతోన్॥ ౨౫॥

చ॥ ఒనరిచి మూపు గోడల సమున్నతలౌ సట లెంతొ నేర్పునన్।
వినుతముగా మృగాధిపతివేషము కుక్కకుఁగట్టి తత్పద।
మ్మునఁ దగనిల్పిన, న్మదసముత్కట సింధురకుంభము ల్పగు
ల్పను షణ్ముకట్టుసింగపు రవంబది యెట్టులు సేయఁజాలెడిన్॥ ౨౬॥

ఉ॥ అడఁగెన్నావికుధాటి; నీటఁబడె నాహో క్షేపణుల్; గొండలన్।
గడుదుర్గంబది మార్గ మంబరము మేఘచ్ఛన్నమో మారుతా।
కడవవ్రాదిటు వార్ధి; మాపడవయు న్గాటంబు గాదయ్యె; నేఁ।
డడుగంటిదో; చేర్చ్చదోదరికి నివ్వారెండు నీచేతనే॥ ౨౭॥

ఉ॥ తుదిదాకన్మ్ములు గ్రమ్ము మేనఁ; గుసుమస్తోమంబు నిర్గంధమా।
అదు చేరంగనలంతనీడ; క్షుధతీఱం బడ్లునుం జేయు; వ।
బ్బదు సత్సంగము; దారికట్టుగుదు; వబ్బా పండ్ల చెట్లొండ్లకె।
ప్పుడుఁ జెన్గోటవు తమ్మచెట్టయిల నీపుట్టేల కాలంగనే॥ ౨౮॥

చ॥ తనువుము నేఁడె చేసి జలదా జల దానము చాతకార్భక।
మ్మునతిచిరోపవాసకృతి ఘూరిదవానల పీడితమ్ము వీ।
వను నిమిషంబులో మఱొకవైపునకు న్పవనంబు నీవెటన్।
జనెదవొ నీజలంబెటనొ చాతకపోతము నేడకేగునో॥ ౨౯॥

క॥ నించితి జలధర ధారా। సంచయముల ధరణి యెల్లఁ; జాతకచంచ।
చ్చంచుపుట ద్రోణిని బూ।రించుట కేమగు శ్రమాతిరేకము నీకున్॥ ౩౦॥

క॥ తడవులఁ బట్టియు నడిగెడుఁ,। గడుః ధి పడదాస; చాతకంబున కకటా।
విడువవొక చినుకు నిండిన। యెడనే నిని చెదవు; పనియిదేల జలధరా॥ ౩౧॥

క॥ ధారాధరా వివేక వి।దూరా వారాశిఁ గురియుదువు వ్యర్థముగాఁ;।
గోరుచుఁ జినుకులె తడవుగ। సారంగము గొలువఁ జూడఁ జాఁగవదేలా॥ ౩౨॥

క॥ ఖరకర కరశుష్కమ్ములు। పరిదగ్ధమ్ములును దావపావకు చేతన్।
మరలన్ శిఖులును మను; భవ।దురు జీవనసేచనమున నో వారిధరా॥ ౩౩॥

క॥ చన వానకారు; నీపాం।గు నడంగును; గోచరములగును నీతిప్పల్;।
నిచుఁ బట్టి తటధరారుహ। వినిపాతన పాపమొకటి విడదో తటినీ॥ ౩౪

చ॥ అలరెడు శ్రీవసంతభవ దభ్యుదయంబున సర్వవృక్షముల్।
దలిరులఁ బూలఁ బండులను, దాదృశపుణ్యము మాకు రేగుఁ జె।
ట్టులకెటుగల్గుఁ; బండ్లు ధరడుల్లెఁ; గారులు పెక్కు లగ్రమా।
కలిత వివృద్ధికంబగు శిఖాపటలంబును గోయఁగాఁ బడెన్॥ ౩౫॥

క॥ అడుగుఁ బురందరునొండెన్;। విడుచు న్ప్రాణంబు దప్పి పేరిమి నొండెన్;।
బుడమిఁ దడవదియొకండే। కడుమానము గల్గుపుల్గు గాంచు తన్బుకుకున్॥ ౩౬॥

చ॥ చినుకుల నిప్పభూజము సుషిక్తముఁ జేయఁదలచెదేని, యో।
వనద, నెపమ్ము మాని జడి వంచుము, జాలముఁ జేసెదేల, పో।
వును సమయమ్ము; పేరివురఁ, బోవదళమ్ములు, నారయూంబు, నె।
వ్వనికిడె; దేఁడు నైకొను; గృపం బరితాము నెట్లు సైచెదో॥ ౩౭॥

క॥ తనఘనత మాని మానునె। తనువె దొఱఁగుఁగాని యిమ్ము దప్పగలిగెనే,।
ననలము చల్లంబనునే;। గను శాంతి నిదార్వయుక్తి, ఘనజలసక్తిన్॥ ౩౮॥

చ॥ దగగొను చాతకంబునకు దక్కనకాఁ జనుదెంచె నిర్మలం।
బగు జలబిందువొక్కటి, యహో యదియు న్బ్రతికూలమాతరి।
శ్వగతిని నూటికిం దొలఁగి చయ్యన నవ్వల దవ్వులంబడెన్;।
బగఱ విధాతయైన నగుఁ బ్రాప్తములుం బరితాపహేతువుల్॥ ౩౯॥

చ॥ ఉఱుము చురాల్చినం జలదుఁ డొప్పరితెంపక నీటిచిన్కు ల।
క్కఱపడి వానకోయిలలు గైకొనా; విశ్వములోన నొండు ది।
క్కఱిమనలేని పోష్యనివహమ్ము లభీప్సితదాత యెన్నియేన్।
కలికులు వల్కినం జెవులు గాఁడిచనన్, సహియించి యుండరే॥ ౪౦॥

[సశేషము.] ఆకుఁడి- వ్యాసమూర్తిశాస్త్రి

నీతికథామంజరి.




గ్రద్ద, పావురములు.

అనేకపర్యాయములు గ్రద్దయొకటి పావురములను పట్టుకొనుటకయి ప్రయత్నము
అవి దొరకక పాఱిపోయి గూటిలో దూరుచువచ్చినందున చేసిన ప్రయత్నము విఫల
ంగా తరువాత నూఱొకపాయ మొకటి యాలోచించి, వానిని చేరవచ్చి "ఓ
రములారా! మీరు నామనోభావమును గనిపెట్టలేక నేనేమో మీకు శత్రుపక్షము
ననని భ్రమపడి నేనుదగ్గఱకు రాఁగానే వృథాభయపడి దూరముగా తొలఁగు
రు సాధుపక్షులయిన మీకు నిత్యమును సంభవించుచున్న యాపదలకు దుఃఖపడి
తముగోర్కి నేనిప్పుడు మీదాపునకు వచ్చినాను డేగలు మొదలయిన వానివలన
సదా కలుగుచుండెడి యపాయమునుండి మిమ్ము రక్షింపవలెనన్న సదుద్దేశము
నామనస్సులో వేఱుచింతలేదు పనికిమాలిన యవిశ్వాసమును విడిచి మీఱం
నన్ను రాజునుగా స్వీకరించెదుపక్షమున మీకు శత్రుభయము కలుగకుండఁ
ండి మిమ్మందఱ నాకడుపులోఁ బెట్టుకొని యాదరించెదను" అని హితోపదేశము
ను. ఆపావురము లామాటలకు సంతోషించి యాగ్రద్దను తమరాజునుగాఁ
నుట కంగీకరించి, సర్వస్వాతంత్ర్యముల నిచ్చి గృధ్రమునకు రాజ్యాభిషేకము
తామాతనిని ప్రభుభక్తిగలిగి సేవించునట్లు ప్రమాణములు చేసెను అంతట నా
రాజు పావురములవద్దఁ బ్రవేశించి ప్రజలయొక్క దేహప్రాణములు రాజుయొక్క
గుటచేత వాని నిచ్చవచ్చినట్లనుభవించుట తనకుఁగల స్వాతంత్ర్యములలో

నొక్కటియని చెప్పి యొక్కొక్క పావురము నే చంపి భక్షింపసాగెను అందుచే దినదినక్రమమున పలచపడి హతశేషములయిన పావురములన్నియు నొక్కచోటం జేరి స్వభావ మెఱుంగక పరునికిం దమపై నధికారమిచ్చి తమలోం దెచ్చిపెట్టుకొన్న పా- ఫల మనుభవింపక తీఱదని విలపింపం జొచ్చెను

గీ. పరుల నైసర్గిక గుణంబు లరయకుండ
విశ్వసించిన నాపదల్ వే ఘటిల్లు;
దీర్ఘముగం బ్రొత్తవాని శోధింపకుండం
బ్రియసఖుండని యంగీకరింపం జనదు




తగవుల మాఱి పిల్లులు.

ఒకనాండు రెండుపిల్లులొకరియింట రొట్టె యెత్తుకొనివచ్చి, దానిని ... కొనుటకు పాళ్ళు తెగనందున రెండునుగలిసి న్యాయమును పొందుటకయి స... బోయెను ఆసభయందా మహా వ్యవహారమును తీర్చుటకు మర్కట చక్రవర్తి న్యాయాధికారిగా కూరుచుండి రొట్టెను రెండుముక్కలుచేసి పెద్ద ముక్క ప్రక్కను చిన్నముక్క నొకప్రక్కను త్రాసులో వేసితూచి, అందొకటి బరు... నున్నందున పెద్దముక్కనుండి నోరుపట్టినంతముక్క కొఱికి న్యాయ నిర్ణయమున చేతులకేకాక దంతములకుకూడ పనికల్పించెను అప్పుడు చిన్నముక్క పెద్దదికా... కోంతి విచారపడి "అయ్యో! ప్రమాదము సంభవించినదిగదా!" అని యిప్పుడు

నైనభాగమునుండి మఱియొక ముక్కనుకొఱికి నోటికిని కడుపునకును మరల పని పెట్టెను తగవు తీర్చుటయం దద్భుతశక్తిని జూపుచున్న యా న్యాయదాత యొక్క సామర్థ్యమునుబట్టి యొకదానితరువాతనొకటి పెద్దముక్క చిన్నదిగాను చిన్నముక్క పెద్దదిగాను మాఱిమాఱి కోఁతి కడుపునిండించుచుండుటచూచి పిల్లులు తమ తెలివి తక్కువ తెలిసికొని "అయ్యో! ఇదియెక్కడిన్యాయము! అంతకంతకు రొట్టె తఱిగి పోవుచున్నది ఇప్పుడున్నదానిలోచెఱియొకముక్కను మాకిచ్చివేసి మమ్ముఁబంపుఁడు మేముదానితోనే తృప్తిపొందెదము" అని న్యాయాధిపతిని వేఁడుకొనెను "మీరు తృప్తినొందినమాత్రమున న్యాయము తృప్తినొందునా? తొందరపడకమీయుభయులలో నెవ్వరికిని హెచ్చుతగ్గులురాకుండ మీయిరువురకును పూర్ణమయిన న్యాయము దొరకు వఱకును కొంచెమోపికచేయుఁడు. ధర్మాధికారిననికూర్చుండి పక్షపాతము చూపిన పక్షమున నన్ను నలుగురును నిందింపరా?" అనిపలికి యాయపూర్వ న్యాయాధిపతి యథాప్రకారముగా ముక్కల్గుకొఱికి డౌడలు తాటించుచున్యాయమును తీర్పసాగెను ఇంతవఱకును కోఁతి రొట్టెముక్కలు మ్రింగుచుండఁగా తాము గుటకలుమ్రింగుచు చూచుచున్న మార్జాలములు శాంతతయంతయు పోఁగా "అయ్యా! ఇఁకమానిమిత్తము మీరాయాసపడనక్కఱలేదు ఈమిగిలిన రవంతముక్కను మాకిచ్చివేసినను మాలో ను సమాధానపడి యూరకుండెదము మీవంటి ధర్మదాతలు లోకములో మఱి రునులేరు దుర్బలులమయిన మమ్మున్యాయము చేయక మీకుతోఁచినంత దయ మమ్ము పంపివేయుఁడు" అని దీనత్వముతో ప్రార్థించెను. అప్పుడు కోఁతి న్యాయమెవ్వరికిని గూడదు మీకునునాకునుగూడ న్యాయమే కావలెను ఇంతసేపటి డి మీవ్యవహారముయొక్క చిక్కు వదల్చుచు మీనిమిత్తమయిశ్రమపడుచున్నందున యిప్పుడు శేషించియున్నయీముక్క నాది" అని తినఁగామిగిలిన ముక్కను వేసికొని చేతులుదులిపి "మీలోనెవ్వరికిని పక్షపాతముజరగలేదు ఇఁకశీఘ్రముగా ండ్లకుపొండు" అని తగవుతీర్చి తాను లేచిపోయెను

గీ వడిగ సభకెక్కి తగవులుపడెడువారు
చెఱుచుకొందురు తమతొంటిస్థితినిగూడ
ఒకరికింతనష్టంబైన నోర్చి సభకుఁ
బఱవ కింటసమాధాన పడుటయొప్పు



ఆఁడుసింహము, నక్క.

ఒకనాఁడొక సింహమును నక్కయు కలిసి మాటాడుకొనుటలో సంతానమును గూర్చి ప్రసంగము వచ్చెను ఆప్రస్తావనలో నక్క సంతానవిషయమున లోకములోని సమస్తజంతువులలోను తమజాతి మిక్కిలి ధన్యమయినదనియు, తమకు కడుపు చక్కగా ఫలించి ప్రతిసంవత్సరమును మూడునాలుగేసి పిల్లలచొప్పున సంతానలాభము కలుగుచుండుననియు, చెప్పి "కొందఱు భాగ్యశాలులీలోకములో రెండుమూడు తడవలకంటె నెక్కువగా బిడ్డలను కననోచుకోకపోయినను, ఆకన్నప్పుడైన నొక్క కూన నెక్కువ పెట్టలేకపోయినను, తమయంతటివా రొరులు లేరన్గి గర్వముచేత విఱ్ఱ యితరులను దమకంటెఁ దక్కువగాఁ జూచుచుందురు." అని సింహమునకు తనట్లుగా నెగతాళిచేసెను సింహ మాపరిహాసమును గ్రహించి రోషముతో "నీ మాట సత్యమే కావచ్చును అయినను కొందఱట్లు గర్వపడుటకు హేతువు లేకపో నీవెన్నిసారులు పిల్లలు పెట్టినను పెట్టినప్పుడెల్ల నెన్నేసి పిల్లల నీనినను నీకడుపునఁ వన్నియు నక్కకూనలే నేనొక్క సారియే బిడ్డను గన్నను నాకడుపునఁ దొక్కటియు సింహపుపిల్ల" అని యుత్తరమిచ్చెను

గీ శక్తిలేనట్టి దుష్పుత్రశతముకంటె
గుణయుతుండైన వాఁడొక్క కొడుకె మేలు;
ఉత్తమగుణంబులేకున్న, నొక్క గొప్ప
వంశమునఁ బుట్టినంతనె వాసిలేదు



పిల్లి, నక్క.

ఒకనాఁ డొకయడవిలోఁ బిల్లియు నక్కయుఁగలిసి యాత్మరక్షణోపాయము లను గూర్చి మాటాడుకొనుచుండఁగా నక్క "నాకు వేయిమాయలు తెలియును. కాఁబట్టి శత్రువులు తారసించినప్పుడు నే నేమాయోపాయముచేతనైనను తప్పించుకోఁ గలను శత్రుభయము కలిగినప్పుడు నీవెట్లు ప్రాణరక్షణము చేసికోఁ గలుగుదువు?" పిల్లినడిగెను. "మిత్రుఁడా! నాకొక్కయుపాయము మాత్రము తెలియును నాకు ేన యా యొక్కయుపాయమును తప్పిపోయినయెడల నేను ప్రాణములకు నీళ్ళు ుకోవలసినవాఁడనే" అనిపిల్లి చెప్పెను "పరితాపకరమయిన నీదుస్స్థితికి నామనస్సు పడుచున్నది. కానిమ్ము నీయసహాయస్థితికి చింతిలఁబోకు సమయము వచ్చినప్పుడు ుపాయములలో నొకటి రెంటిని నీకు నేర్పెదనులే "అని నక్క పిల్లి నూరడించు డెను ఈమాటలు నోటనుండఁగా నే యచ్చటికి వేఁటకుక్కలు పరుగెత్తుకొనివచ్చెను. ఁడు పిల్లి తనకుఁ దెలిసిన యొక్క విద్యతోను శీఘ్రముగా చెట్టుమీఁది కెగఁబ్రాఁకి ప్రాణములు కాపాడుకొనెను నక్కమాత్రము తానెఱిఁగిన కోటివిద్యలతోను ణమార్గమును గానక కొంతదూరము పరుగెత్తి తుదకు కుక్కలకు చిక్కి ప్రాణ లు విడిచెను


గీ॥ బూటకములైన విద్యలు నూటికంటె
నుత్తమంబైన సద్విద్య యొకటిమేలు
ఎల్లవిద్యల నింత్రవే లిడుటకంటె
నొకటి చక్కగా నేర్చిన నొదవుసుఖము



పంది, తోడేలు.

పిల్లలపందియొకటి తనపిల్ల లెల్లను చుట్టును జేరి యాడుకొనుచుండఁగా వేడుక చూచుచు వానిసమీపమునఁ గూరుచుండెను అప్పుడా దారిని బోవుచున్న తోడే లొక్కటి పందిపిల్లలనుజూచి వానిలో నొక్కదానిని తనగర్భమునందుఁ జొప్పింప వలెనని యెంచి, తనకోరిక తీర్చుకొనుటకు మార్గముకానక వానితల్లితో స్నేహముచేసి తదనుగ్రహ సంపాదనము చేయఁదలఁచి మెల్లగా సమీపమునకు వచ్చి "ఓయిల్లాలా! నీవు నీబిడ్డలతో సుఖముగానున్నావా? గంతైదు పిల్లలను నిన్నును జూచుటచేత నాకు కన్నులపండువుగానున్నది ఈపిల్లలను రక్షించుటలో నీకు నావలని తోడ్పాటై గావలసియున్నయెడల వీనిని నాకడుపులోఁ బెట్టుకొని నీకుమాయుగా పెంచుటకు సిద్ధముగానున్నాను నీకిష్టమున్నయెడల నీబిడ్డలను నాకొప్పగించి నీవు కొంచెము దూరముగాఁబోయి మంచిగాలి యనుభవించి రావచ్చును" అని తనశిశువాత్సల్యక గనఁబఱిచెను "అయ్యా! మీహృదయములోని దయారసమంతయు నాకుబోధపడి నావంటి యల్పులు తమవంటి పెద్దల కాయాసము కలుగఁజేయుట యపచారము తమరు నాక్షేమసమాచారమును విచారించుటకయి తలుచుగా శ్రమపడి యిక్క విజయం చేయకుండుటయే నాయభిమతము కాఁబట్టి మీకు మామీఁద నిజమ యనుగ్రహమున్నపక్షమున, మీరు మఱియెప్పుడును మాకుదర్శనమియ్యక మీ మమ్మొంటిగా బ్రతుకనిండు ఇదియే మీరుమాకుఁజేయవలసిన మహోపకారము" ప్రార్థించి పంది తోడేలును సాగనంపెను

గీ॥ క్రొత్తవారలు తమయంతఁగూర్మిచూప
వత్తురేనియు శంకింపవలయు వారిఁ
బాలురన్యుల యుపచార వాక్యములను
శీఘ్రముగ విశ్వసించుచుఁ జెడుదురిలను



గుఱ్ఱము, గాడిద.

యుద్ధభూమికిఁ గొనిపోవుటకయి మంచిజీనుకట్టి యలంకరించుటచేత సంతో షము పట్టఁజాలక పర్వతగుహలు మాఱు మ్రోయునట్లుగా నికిలించుచు గుఱ్ఱమొకటి నానాముఖములపరుగులెత్త మొదలుపెట్టెను అప్పుడు పెద్దబరువు మీఁదవేసికొని మోయ లేక కాళ్లీడ్చుకొనుచు నడుచుచున్న గాడిద యొకటిమార్గమధ్యమున దానికంటఁబడెను ఆగార్దభమునుజూచి గుఱ్ఱము మహాగర్వముతో "నీవు దారితొలఁగి దూరముగాపో ...ందగమనమువిడిచి వేగిరముకదలలేకపోతివా నీవు నాకాలి క్రిందఁబడినలిగిపోదువు '" అనిపరిహాసముగాఁ బలికెను గర్వాంధతచేత క్రింద చూడక గంతులు ...న్న గుఱ్ఱముమందఱమాఱుమాట పలుకుటకు సాహసింపక యాగాడిద మెల్లగా ...నారకొత్తిగిలి దానికి దారియిచ్చెను ఇట్లు జరగిన కొంతకాలమునకాగుఱ్ఱము ...ములో గాయపడి కుంటిదయి యొకకాపువాని కమ్మఁబడి వాఁడు తన మీఁద ...ఱువేసి తోలుకొనిపోవుచుండఁగా కుంటికాలితో మెల్లగానడుచుచు మరల ...దకెదురుపడెను అప్పుడాగాడిద ప్రతిసత్కారము చేయుటకు తనకిప్పుడు వంతు ...వి భావించి "ఓమిత్రుఁడా!" అనిపిలిచి, "నాఁడు నానడకనుజూచి పరిహ ...హానుభావులు కారా! తమరు? అప్పటితమ గర్వమునుజూచితమకెప్పడో యిట్టి పట్టునని నేను నాఁడే నామనస్సులో ననుకొన్నాను" అనిపలుకరించెను

గీ. ముందుగర్వంబునడువ, నెప్పుడును దాని
వెనుకనే యవమానంబుఁ జనుచునుండు;
గర్వితుని కాపదయొకింతకలుగునేని,
ఉల్లములసంతసిల్లుదు రెల్లజనులు



తోడేలు, మేఁక, గొఱ్ఱెపిల్ల.

ఒకదినము మేఁకయొకటి గొఱ్ఱెపిల్లకు పాలిచ్చుచుండఁగా తోడేలు చు "ఓ వెఱ్ఱిశిశువా' ఇది నీకన్నతల్లి కాదు అదిగో నీతల్లి యక్కడమందలో మేయుచున్నది అక్కడకుపోదమురా" అని దూరముగా నున్నయొక గొఱ్ఱెలమందను జూపెను "అయ్యా! మీరిప్పుడు చూపినది నాతల్లియే కావచ్చును అయినను పుణ్యాత్మురాలయి యీమేఁకయే నన్నుఁజిన్నప్పటినుండియు పుత్రప్రేమతోఁ బెంచుచుండుటచే నేను తల్లినిగా భావించుకొనుచున్నాను ఈమేఁక తనకన్న బిడ్డలకయినఁ గొ పాలు తక్కువచేసి నాకేలోపమును గలుగకుండ పాలిచ్చి పెంచుచున్నది యిట్టి పుత్రవాత్సల్యముతో నన్నుఁ గాపాడుచున్న యీమేఁకయొద్దనే నేనుండి మాతృభక్తిని జూపెదను" అని యాగొఱ్ఱెపిల్ల మాఱుపలికెను

గీ॥ బాగుగాఁదమసుతులఁ గాపాడనట్టి
వారులోకంబులోఁ బశుప్రాయులెపుడు;
విద్యయును బుద్ధిచెప్పించి పెంచువారి
యెడఁగృతజ్ఞులై బాలురు నడువవలయు



కం॥ వీరేశలింగము

ధ ర్మ వ తీ వి లా స ము.

మొదటి ప్రకరణము.

శ్లో॥ శ్రీమంతంత్రయశూన్యంచ త్రయకారణరూపకం।
ప్రాపకం సజ్జనానాంతం వాజ్మనోతీతమాశ్రయే॥

"శ్రీ విజయనగరము" అను సంస్థానము నేలు "గజపతి" యను పారంపర్య మనుగల రాజులు పూర్వకాలమునుండియు సకలసద్గుణ సంపన్నులును పరా క్రమవంతులును దాతలును అయి యుండిరి. మన్నెములను జయించి మన్నెసుల్తాను అను బిరుదునువహించుట పరాక్రమసూచకముగదా! ఇట్లే యనేకాగ్రహారములు చేసి బ్రాహ్మణులకు సమర్పించుట దాత లనుట కుదాహరణము. ఇందుకు దృష్టాంత ముగా విజయనగరసంస్థానమం దున్నన్ని యగ్రహారము లితర సంస్థానములలో ప్రస్తుతము కనబడుట యరుదనవచ్చును. అట్టి యనేకాగ్రహారములయం దగ్ర గణ్యమనదగు "జామి" అను నగ్రహార మొకటి గోస్తనీ నదీతీరమున నున్నది. "జామి" అనునది "శమి" అను మాటవలన కలిగినదట. పూర్వము పాండవులు ధను ర్బాణములు దాచినది యీ శమీవృక్షమే. ఇది యీగ్రామమునకు దక్షిణమున శ్యామలాంబపుట్టమీదనే యుండెను. పాండవులు తమధనుర్బాణములను కాచు టకు నియమించిన శక్తులే యీ పెద్ద శిలావిగ్రహములు. ఇప్పుడు కలికాలము గనుక, ఆ ప్రకారముగా రాళ్లయిపోయినవి. ఈగ్రామమునందలి మాధవరాయని గుడి కుంతీదేవిచేత ప్రతిష్ఠచేయబడిన కుంతీమాధవస్వామివారే ఒకసంవత్సర మున గొప్పవరదలో కొట్టుకొనిపోయి యిప్పుడు పద్మనాభస్వామివారితో డను చేయుటయగాను అక్కడ ప్రతిష్ఠచేయబడిరి.

"ఈ జామి అగ్రహారము గొప్పక్షేత్రములలోనిది" అని యనేక ప్రాగల్భ్య ము చెప్పుచుండు నక్కడి యగ్రహార మహాజను లనేక వేదశాస్త్రములయందు పండితులును, యజ్ఞములు చేసి ప్రతిష్ఠసంపాదించువారును, ఎప్పుడు నుల్లాసముతోనే కాలక్షేపము చేయువారును, శరీరపరిశ్రమ యెట్టిదో యెఱుగనివారునై యుండిరి. ఇంచుమించు రెన్నూరు సంవత్సరములక్రిందట ఈ యగ్రహారమున వఝుల శివరామసోమ యాజులుగారు అను భుక్తయొక్క ప్రభావ మధికముగా నుండెను. ఈయనకు సోమయాజులు అను నామము కలుగుటకు తమకున్న నాలుగుపుట్లభూమిలో సగము ఖర్చుపడెను. ఆయజ్ఞమునం దాయనకు గలిగిన కీర్తికి అప్పటి బ్రాహ్మణుల నోళ్ళ

యందు స్థలము చాలకయుండెను. ఈయనకు వేంకటావధానులు రామమూ
శాస్త్రులు అను నిద్దరు కొమాళ్ళు గలరు. వారును తమతండ్రిగారి యుద్యోగమ
యవలంబించిరిగాని వెంకటావధానులు మాత్రము తన యొక్క కొమారుడగు సుం
మును వెంటబెట్టుకొని విజయనగరముపోయి యక్కడనే కాపురముండి కొమాం
చదువువ్రాతలు నేర్పుచుచుండెను. రామమూర్తిశాస్త్రులు తమ తండ్రిగారిఖ్యా
తానును సంపాదించు నుద్దేశముతో నుత్సవములు సమారాధనలు చేయుచు స్తో
పారముల కుబ్బుచు కాలము పుచ్చుచుండిరి. ఈయన తనరాబడి తాను జేయు క
లకు చాలక క్రమక్రమముగా ఋణములు చేయనారంభించుచుండగా తనభా
గర్భవతియగుట జూచి యుప్పొంగి యామె మనోభీష్టములను దీర్చుటకుగాను ఋ
మును వృద్ధిజేయజొచ్చెను. ఆమెపేరు కోకిలాంబ. విద్యచేగలుగు తెలివిమాత్రమ
లేదుగాని యీమెయం దనేక సుగుణములుగలవు. పదియవమాసమున నొకకొమా
రుడు గలిగెను. రామమూర్తిశాస్త్రులుగారు రణిసంతోషముతో జాతకర్మమ
నామకరణము మొదలగునవి నెరవేర్చి పుత్రోత్సవము పంచిపెట్టుట గ్రామ సమ
రాధన జేయుట మొదలగు నుత్సవములకు పెరుగుచున్న ఋణమునుగూర్చి య
వంతయు వంతలేక పొంగుచుండిరి. కొమారునికి ప్రకాశమని పేరుపెట్టిరి. వ
రెండుసంవత్సరముల కొకకొమార్తె గలిగెను. ఆమెకు ధర్మవతియని నామ
చేసిరి. ఇందుకు తమకున్న ఋణము మరింత పెరిగెను. మరి రెండుసంవత్స
మరియొక కుమారుడు గలిగెను. ఆశిశువుపేరు సుబ్బారాయుడు. ఇందు
పాపము రామమూర్తిశాస్త్రులుగారు రెంతవ్యయము తగ్గించినను తన రా
సగము వడ్డీలక్రింద కర్చుపడుచుండుటకు విచారమాయునకు సంవత్సరమునకొ
మాత్రము కొంచెము తగులుచుండెను. వడ్డీలు తీర్చినతరువాతమిగిలినది తమకు
రమునకు కావలసిన ధాన్యములు మొదలగునవి జాగ్రత్తపరుచుటకు చాలక పో
డెను. అయినను తనయొక్కయు తనపిల్లలయొక్కయు జాతకములు చూచుకొ
డెను. ప్రత్యేకముగా ప్రతిజాతకమునందును, వీడు గర్భశ్రీమంతుడనియును అ
ములకు లోపమనుమాట స్వప్నమందైన నుండదనియు కనుపడుచున్నట్టు ప్ర
యును జెప్పుచుండెను. ఈసందుచేతనే రామమూర్తిశాస్త్రులుగారు పండుగ ప
మొదలగునవి తక్కిన యగ్రహారస్థులకంటె మరింతగొప్పగా నెరవేర్చుచ
అట్టిసమయమున సంక్రమణము సమీపించుచుండెను. ఆపండుగు నెలదినము
దనగా నెలగంటపెట్టినదినము మొదలుకొని దేవాలయమునందును బ్రాహ్మణు
వాకిళ్ళయందును పండుగ వృద్ధియగుచుండెను. ఉదయము కాకముందే వండి

భోగమును పూజాదులు నివేదించుచుండిరి. దేవాలయమంటపలి యంగణములో ర్యోదయమగుట యగ్రహారస్థులకో స్వామికో తెలియజేయుటకై కాబోలు గళవాద్యములు మ్రోగుచుండెను. స్వామి పగలే తిరువీథులు వేంచేయుచుండిరి. లయందు స్వామిసేవ యధికఫల మొసగుననియు, ఇతరసమయములయం దైన రాత్రిదివిటీలు మొదలగుకర్చు లధికములగుననియు ధనుర్మాసపుసేవలు తరు మ్యేను. ప్రతివారి వీధివాకిలియందును ఒకరికంటె నొకరు ముందుగా లేచి సూర్యో దయమునకు ముందే మ్రుగ్గులు పెట్టుచుండిరి. అట్టిసమయమున కోకిలాంబ తన హమువద్ద మ్రుగ్గుపెట్టుచుండగా పొరుగు అచ్చమ్మవచ్చి నిలిచి యిట్లనియె.

అచ్చమ్మ—కోకిలమ్మా! ఈమ్రుగ్గు ఎందుకుపెడతావో యెరుగుదువా?

కోకి— చీమలకోసమమ్మ, అవి యీవరిపిండితిని సంతోషిస్తే సంకరమయ్య గాడా సంతోషిస్తాడమ్మ.

అచ్చ—అయ్యో! ఇదేమిటమ్మా? నాయెమికెలు. మీరువరిపిండి ముగ్గు పెడ రుగనుక మీరలాగంచారు. అందరూ పెడతారాపిండి?

కోకి—మరియేమిటో చెప్పరాదా?

చ్చ— నిన్న మ్మా మాఽకిమిదొడ్డమ్మ చెప్పింది. సొర్గానికిమ ఫన్నెండు . నెలగంటి పెట్టగానే నాలుగుధ్వారాలు తెరుస్తార్ష. అంచేతే యీరోజు పోయినవాళ్ళకి మహాపుణ్యం. అవునా లేదా? పెద్దదానవు నువుచెప్పమ్మా! కముసలి ముత్తైదువువైపుతిరిగి అడిగెను.)

ముత్తైమ్మ— అవునుమమ్మా. భోగినాడు సొర్గానికి ఎనిమిది ధ్వారాలు తెరి యి. సంకరమాణంనాడు కనుమునాడుకూడా ఫన్నెండుధ్వారాలు తెరిచేస్తా గుకే నెలగంట పెట్టినతరువాత రోజు నాలుగుధ్వారాలముగ్గు సక్రమాణం డుకూడా ఫన్నెండుధ్వారాలముగ్గు.

చ్చ— అయితేనూ కోకిలమ్మా! సంకరమయ్య పాదాలుపెట్టేవుకావేమి? స్తుందిమమ్మా సంకరమయ్యకి. మీముగ్గు బాగుందిగాని జోగిమ్మగారిముగ్గు డుతూందో. మాముగ్గుచూస్తే ఎంతకలకల్లాడుతూందో!

కో—మీది వెలవెల. మాదిమహాలక్షిమి కొండలాగుంది. మాబాగా అంచా వ్వు.

ఇట్లుభయులును జగడమాడజొచ్చిరి— చదువువాసన నెరుగని మూర్ఖస్త్రీల కై మంచివాక్యములు ప్రస్తావనచేయుట కెట్లుగలుగును? చిన్నయీడుబాలు నొక్కొక్కగుంపుగా గూడి గోళీకాయలు సరిబేసులు మొదలగు నాటలా

డుచు నందువివాదములు పడుచు తిట్టుకొనుచు కొట్టుకొనుచు తుదకు పెద్దవారు గూడ జుట్టులు ముడిపెట్టుచుండిరి. మరికొంచెము పెద్దయీడువా రందరు అరు మీదను చావిళ్లలోను గూరుచుండి రేయింబగళ్ళు వినోదములు చేయుచు నొక్కొక రాత్రి తెల్లవారుసరికి ఒకరిద్దరు పకీరులగునట్లు జూజములాడుచు, ఆదుఃఖము నొండొరులతో బోరాడుచుండిరి. ఆపండుగును దేవుడెరుగునుగాని యట్టియుత్సా సమయమగు పండుగు మూడుదినములయందే యనేకులు ద్రవ్యహానిచే దుఃఖించి ర టకు సందేహము లేదు.

రెండవ ప్రకరణము.

ఇట్లు పండుగు వెడలగా గౌరమ్మ యుత్సవము జరుపుటకు ప్రయత్నము చేయనారంభించిరి. కొంత బంకమన్ను దెచ్చి యొక పళ్ళెరమునందుంచి యొక ముత్తైదువ నెత్తికెత్తి పుణ్యస్త్రీ లందరును గూడి నడువగా, ఒకబణాత దుప్పటి యుల్లాభము పట్టి వెనుక పురుషులందరును ఎండచల్లపడినను రంగురంగుల గొడుగు లెక్కపెట్టి పట్టి సరససల్లాపములాడుచు నడచుచుండిరి. స్త్రీ తమయలంకారములకు తామే మెచ్చుకొనుచు, వారియం దొకతెకు అనేక నగలున్నచో నామెయే సర్వోత్కృష్టురాలని యితరులందరు భావించుచు చుండిరి. ముందుభాగమున డప్పులు భజంత్రీలు మొదలగు వాద్యములు తరు ను. ఇట్లు కొంతదూరము నడిచి యొక కంసాలివాని యింటికి జేరి యామన్నున కొప్పగించి వేగముగ గౌరమ్మను చేయుమని చెప్పి తిరిగివచ్చిరి. వాడును గౌ పుట్టించుటకు పూనుకొనుట చూడగా హిమవంతుడే కంసాలిజన్మము నెత్తెన దరు నొక్కిచెప్పుచుండిరి. గౌరమ్మ తయారైనతరువాత మున్సుపటికం యుత్సవముతో దెచ్చి గౌరమ్మను రామమూర్తిశాస్త్రిలుగారి యింట ప్రతిదినము సాయంతన మధికముగా నుత్సవము జరుగుచుండును. స్త్రీలందరు జలు చేయుచుండగా పురుషులు కొందరు భజనలు చేయువారును, కొందరు ములతో గౌరమ్మకు గుమాయించకుండ విసరువారును, కొందరు స్వస్తిజెప్పువా కొందరు వేషములుకట్టి వెట్టివెట్టి నాటకము లాడువారును, ఒకరినొకరు పరిహా లాడువారును, సొన్నాయివానికి పాటలు పురమాయించువారును, అయి యు పగటిసమయమున రెండుగంటలు మొదలు ఆరుగంటలవరకును వీధులన్నియు గులతోను, మందులమారివాండ్రతోను, హెచ్చరిక జంగములతోను, పకీరుల

క నానేక వేషములతో నిండియుండును. తమ యవివేకముచే తమకిట్టి వేషములే కకుగతియగునను భావమును సూచించుచు తమ్ముజూచెడు స్త్రీలు మెచ్చవలయునని గాయా స్థలములయందు మరికొంతసేపు నిలిచియాడుచు, తామిట్టి గొప్పకార్యలు చేయుచుంటిమని యుప్పొంగి మరింత యెక్కువగా గంతులువేయుచు, గ్రరపు పెంకెచ్రములు చేయు వినోదము లిట్టివైయుండెను ఆరోజులలో చదువుతలు చట్టుముట్టెను. శాస్త్రపాఠములు చల్లారెను. ఈయగ్రవర్ణములకు తోడు ంపము చేతిపనులచే జీవనములు చేయు దేవాంగులు మొదలగు నితర జాతులవారు నగూడ నారోజులలో తమపనులనుమాని కోడిపందెములు పొట్టేలుపందెములు మొదలగు వినోదములు చేయుచుండిరి. ఇది కొంతనయముగాని జూదమునందు మాత్రము తాము సంవత్సరమునుండి యార్జించిన విత్తమునంతను పోగొట్టుకొని దుఃఖించుచుండిరి. గౌరమ్మ యుత్సవ మీప్రకారము తొమ్మిదిరోజు లయినతరువాత రామమూర్తిశాస్త్రులుగారి యింట నొక గొప్ప బ్రాహ్మణసమారాధన జరిగెను. కడపటిరోజున పాపము గౌరమ్మను ఆమెకు సవతియగు గంగలో బడవైచిరి. ఆరోజున జరిగినయుత్సవము మరియొకమాదిరి వింతను గలిగించెను. ఈ మహోత్సవము చే రామమూర్తిశాస్త్రులుగారు పకీరగుచుండుట. ఇట్టియవివేకములచేతనే యగ్ర మహాజను లనేకు లన్నములేక పట్టణములుచేరి యిడుములు పడుచు పిల్లలకు చెప్పించలేక తాముచెడి తమపిల్లలను జెరుచుచుందురు. వెంకటావధానులు ను తనకుమారుని బలవంతముచే విజయనగరము చేర్చెను. కాని రామ శాస్త్రులుగారి పెద్దకుమారుడు గూడ వివేకవంతుడేకాని తన తండ్రిగారిని మార్గమునకు దెచ్చునంతటి సమర్థుడు గాకయుండెను. రామమూర్తిశాస్త్రి తమపిల్లలకు విద్యాభివృద్ధి విషయమయి శ్రమపడక యుండలేదు. తాను డుగనుక స్వయముగానే విద్యగరపుచుండెను. అదిగాక వీరియింటివద్దనే ము చేయుచు వీరివద్ద విద్యనేర్చుకొనుచుండు విద్యార్థులనేకులు పూర్వకాలము ను నున్నారు. ప్రకాశము రానురాను పండితుడు కాసాగెను. ధర్మవతి విద్యయందత్యాసక్తిగలదై తనతండ్రివద్ద గూరుచుండి యాయన బోధించునది వినుచుండును; విద్యార్థులతో జేరి వ్రాయుచుండును. ఇట్లు క్రమక్రమమున చదువులయందు గడితేరుచుండెను. కోకిలాంబకు ఈచిన్నది చదువుకొనుట యెంతమా నిష్టము లేదు. అందుచే పిల్లను వెడవెడ పనులకు బంపియు ఆడుకొమ్మని ంచియు సాధ్యమయినంతవట్టుకు విఘ్నములు చేయుచుండెను. ధర్మవతి తన చెప్పిన కార్యములన్నియు నెరవేర్చుచు తనచెలికత్తెలతో కొంతసేపుఆడుకొనుచు

చదువుమాత్ర మేమరకయుండెను. ఈమెనెల్లప్పుడును విడువక బహిఃప్రాణ మ
దగురత్నము అను బాలికయు ధర్మవతి సహవాసవాసనచే కొంచెము చదువు వ్రాతలల
తేరెను. ఆహా! సత్సహవాస మిట్టిదేగదా! ఇక సుబ్బారాయుడు చదువు అనగా
పెద్దపులియని యెంచి తండ్రి "నాయనా రమ్ము. గుణితము చేయుము" అనగా ఎట్ట
లకువచ్చి కూరుచుండి కొంచెమేమేమో గొణిగి తండ్రి కొంచెము పరాకుగానున్న సః
యమున చప్పున లోపలికి పారిపోవును. లోనికొకపిల్లవాడు పోయిపిలువగా తల్లివ
కు పరుగెత్తి ఆమెచంక కెక్కును. అంతట రామమూర్తిశాస్త్రులుగారే కోపముతో
లోపలకు పరుగెత్తి బెదరించుచు పిలువగా, కోకిలాంబకు చిన్నకుమారునియం
దతిప్రీతియగుటనే వానిని పోనీయక తనయక్కున జేర్చి చెక్కిలిముద్దిడి చుబుకము
పుడుకుచు "పోనియ్యండి. వీడు చదువుకోవడానికి ముందు మనుసొచ్చినంతకాల
మున్నది. వీనినికొట్టుచుండగా నాకన్నులు చూడలేవు. ఈరోజుకూరుకోండి" అను
చుండును. రామమూర్తిశాస్త్రులుగారెంత చెప్పినను కుమారుని విడువక యుండె
ను. ఇట్లు కొంతకాలమునకు సుబ్బారాయుడు మిక్కిలి దుండగీడై చదువును కషా
యముగను తండ్రిని తృణప్రాయునిగను జూచుచు తల్లికి ముద్దులుచూపుచు చెడు
సహవాసస్థులకతిమైత్రి గనబరుచుచు నాటలుపాటలు పెంకెతనములు మరిగి తః
ఇంటిమీద రాయివిసరి వీపు ఒడ్డెడువాడై యనావరణ గజమువలె నిరంకుశ
దిరుగుచుండెను. ఇప్పుడు విద్యచే బుద్ధిని ప్రకాశముచేయుచున్న ప్రకాశః
పదునొకండు సంవత్సరములును విద్యాబుద్ధులచే సద్ధర్మవతి యనదగు ధః
తొమ్మిది సంవత్సరములు నుండెను. దుండగీడగు సుబ్బారాయని కేడుసం
ములు వయస్సు. ఇట్టి యీ బాల్యసమయముననే ప్రకాశమును ధర్మవతి
చదువను వ్రాయను లెక్కలువేయను సమర్థులయిరి. మరియు జెలువముగ ధ
కవితాలతయు నంకురింపసాగెను.

అట్టిసమయమున నొకనాటి యుదయమున శాస్త్రులుగారును ప్రకాః
కొందరు విద్యార్థులును గూరుచుండి తెలుగుభాగవతము పట్టుకొని ప్రసంగిం
డిరి. ధర్మవతి లోపలిగుమ్మములో గూరుచుండివినుచుండెను. రుక్మిణీకళ్యాణము
గింపబడుచుండెను. అట్టిసమయమున నొక నల్లని బ్రాహ్మణుడు తనభుజమ
వెనుకకు కృష్ణాజినమును ముందుకొక చిన్నరాగిజారియు తలకొక కావిధోవతి
యున్న, నడుమునకు బిగించిన గావంచాకు కట్టియున్న పెద్దయిత్తడిచెంబు
తట్టున నొకమాదిరిగా నల్లలాడుచుండ రొంటి నిరికించిన పెద్దపొడుముకాయ
కంటివలె నొప్పుచుండ చేతనున్న పొడుగగుకఱ్ఱను క్రింద కణాలున ఖః

ట్టుచు కుళ్ళుదగ్గుచు దగ్గుచు వచ్చి ప్రవేశించుచుండగా

రా॥శా—ఓహోహో బావగారా! రండిరండి. అవునే మీచిన్నన్న రామావధానులుగారు వచ్చినారే చూడేలేదా? రా. చెంబుతో నీళ్ళుతెచ్చియ్యి కాళ్లు కడుక్కోవడమునకు.

కోకి— (చెంబుతో నీళ్ళుతెచ్చియుంచి) చిన్నన్నా యేమిరా యింత గొడ్డను చేసుకొని తినేవాడవు. (అని కొంచెము ఏడ్చుచున్నది.)

రా॥అ— వూరుకోవమ్మా! మాంభాగానేవున్నది. నెలరోజులేకాదమ్మా అయినది. నేనువచ్చి వెళ్ళినది. అయితే యీమాటు నాలుగురోజులు వుంచాను లేవమ్మా.

రా॥శా— బావగారు! మనవాళ్ళందరూ భాగావున్నారా? మీఅన్నగారి కుమార్తె (చిన్నవవ్వులో) మాకోడలు బాగావున్నదా?

రా॥అ—అందరూబాగున్నారు. మీకోడలా? (నవ్వుచు) అప్పుడే పేర్లు పెడుతూన్నారు. అవును. భాగానేవుంది. మీకంటె— ఇంతకు మేనరికము.—

రా॥శా— వివాహమువిషయమయి తరువాత మాటలాడుదాము. రెండు జాములు కావచ్చినది స్నానముచేతాము రండి.

అందరును భోజనము చేసినతరువాత సావకాశముగా వెనుక ఇంటిముందు అరుగుమీని రామమూర్తి శాస్త్రిలుగారును రామావధానులును ప్రకాశమును విద్యార్థులును గూరుచుండియుండిరి. కోకిలాంబ అడ్డాలలో తనకొమార్తెను బెట్టుకొని గృహములో గూరుచుండియున్నది.

రా॥అ—మాంచలమయ్యన్న మిమ్ము అడుగుమన్నాడు. ఈసంవత్సరం మీరు చేస్తారా?

రా॥శా— చెయ్యవాలండి. మీ అన్నగారు పిల్లనివ్వడం విషయమయి యేమన్నారు.

రా॥అ— అయ్యా! మీకొక్కమాట చెప్తాను. మీకంటె మంచిసమ్మంథం వుందండీ? చేసిన సమ్మంథం. మీరు మహాయోగ్యులు. పిల్లవాడు పిల్లవాడు. అంతో చదువుకుంటున్నాడు. వీడు బుద్ధిమంతుడని నేను చెబ్తూవుండేవాణ్ని వాళ్ళు మీవాడికే యిస్తారండి. నిశ్చయం.

రా॥శా—అలంకారం విషయమయి యేమన్నారు? మీఅన్నగారు.

రా॥అ—అదంతా మీకెందుకండీ నేను బందోబస్తు చేసినాను. ఏమలంకార పేరు అలంకారం. చూశారా మావూళ్ళో సూర్యనారాయణసోమయాజులు.

తను మహాచదువుకున్నవాఁడ్షె. వాడిచదువు చట్టుబండలు. నలుగురుకూతుళ్ళనీ గాడ్దె యిరవై నాలుగు వందల కమ్ముకున్నాడూగదా! నలభై యేళ్ళవాడు యె యేళ్ళవాడు యిలాగంటివాళ్ళే అల్లుళ్ళుండరున్నూ. పాపము అయిదోకూతు మూడేళ్ళ గుంటభడవ. దాన్నితీసుకుపోయి యెక్కడో కృష్ణాతీరమున యె యేళ్ళవాడికి కట్టిపెట్టి పన్నెండువందల రూపాయలు నిరుడే తెచ్చుకున్నాడు. శుభవర్తమానంకూడా వొచ్చిందిషమండీ. మొన్ననంతా యేడుస్తున్నారు. వా మొఖంయేడుపుసరిగదా. ఇన్నివందల రూపాయీలు వొళ్ళోపోసుకున్నా త ముష్టిముంత వొదిలిందా. తిండానికి వణ్ణంలేక మలమలమల మాడుతూన్నా ఇలాగంటివి యేమిపెళ్ళిళ్ళండీ? పిల్లల్ని చంపుకోవడంగాని—

రా॥శా— అది బహుపాదిత్యం. అటువంటివి మన పూర్వులనాటినుం లేవు.

రా॥అ—ఆఁ. ఆఁ. కనుకనే మనవిచేస్తూవున్నాను. మీపిల్లదాని పెళ్ళికూడ యీరోజుల్లోనే చేసేస్తారా?

రా॥శా—అదే ఆలోచిస్తున్నాను. తగినవరుడు.—

రా॥అ— మావాడు యిప్పుడు భారవి చదువుకుంటున్నాడు. వాణ్ణి మీ చూశారుకాదూ? ఎట్టిగావుంటాడు. ఇప్పుడు వాడికి పధహారోయేడు.—

కోకి— అవునురా అన్నయ్యా! మీవాడికే యిస్తాంరా. మాబాగుంచుం సంమ్మధం. ఇషుచషూ అషుంచిషూకూడా కలుస్తుంది. చూశావా ఒఖసంక మాణం వొచ్చిందంటే మీకైనా మాకైనా కోడల్ని పుట్టింటికి దిగబెట్టడం మర్ని పండుక్కి తెచ్చుకోడంకూడా వొక్కమాటే కలిసొస్తూవుంచుంది.

రా॥అ—అయినా మాకిస్తాడా యేమిటమ్మా నీపెనిమిటి.

కోకి— ఇవ్వరూ? నేనూరుకుంటానా ఏమిటి. అన్నట్టు మీపిల్లని మాపిల్లని మీకూ యివ్వడం కుండమార్పులంటారు శాబోలుషుమా.

రా॥అ— అఖ్ఖర్లేదు. నువ్వూ నేనూ పింతండ్రి పెత్తండ్రి బిడ్డలం చెయ్యవొచ్చును. కాని యెంత చెప్పినా నువ్వు చెప్పడమేగాని బావగా కుండా వున్నారు.

కోకి— ఎవరో వస్తూన్నారు. (అని లేచి పిల్లనక్కడదించి లోపలి పోయెను.)

రా॥శా—బాపిరాజుపంతులుగారా రండి. కూర్చుండండి. [సశేష

మృచ్ఛకటికము. (౫౦౨-పుట శేషము.)

షష్ఠాంకము.

[చేటి ప్రవేశించుచున్నది.]

చేటి— ఏమి! ఆమె యింకను లేవనే లేదా? కానీ నేనుబోయి లేపెదను జూడు!

(అంచు నాట్యముతో నడుచుచున్నది.— ఇంతట నొడలెల్ల ముసుంగుగప్పుకొని గుబ్బుకట్టి నిద్రించెడు వసంతసేన ప్రవేశించుచున్నది.)

చేటి—(నిరూపించి) అమ్మా! లెమ్మా! లెమ్మా! తెల్లగఁ దెల్లవాఱినదిగదమ్మా!

వసం—(మేలుకొని) ఏమీ! రాత్రిలోనే తెల్లవారినది?

చేటి—మాకందఱకుం దెల్లవాఱినదిగాని మీకింకను రాత్రియే లేవమ్మా!

వసం—ఓసీ! సరేగాని మీజూదగాఁడేఁడీ?

చేటి— అమ్మా! వర్ధమానకునితోఁ జెప్పి పుష్పకరండకమను జీర్ణోద్యానమునకై వెళ్ళినారమ్మా చారుదత్తుఁడుగారు!

వసం—ఏమని చెప్పి?

చేటి—వసంతసేన యేగుదెంచునుగాని రాత్రి ప్రవహణము కట్టుమని.

వసం—ఓసీ! నేనెక్కడ కేగవలసెడు?

చేటి—అమ్మా! చారుదత్తుఁడుగారెక్కడకో అక్కడకే!

వసం— (చేటిం గౌఁగిలించి) ఓసీ! రాత్రి లెస్సగాఁ జూడలేనైతిని. కనుక ఓసీ! ఇప్పుడు కన్నులాఱఁ జూచుకొనెదను లేవే! ఓసీ! అభ్యంతరచతుశ్శాలకమునఁ

...నా?

నాలుగిండ్లచావడిలోనే గాదమ్మా? సర్వజన హృదయములందును

మ్మా! •

...రి పరిజనులు తపియించెదరా?

...

గలప్పుడు.

...ందుగా నేనే సంతపింపఁదగును. ఓసీ! ఈరత్నావళి నందు

...రైన ధూతాంబగారికి సమర్పించి యిట్లు మనవిచేయవలెను.

...ని గారికి గుణనిర్జితనగు దాసిని. అప్పుడు తమకుంగూడ.

కనుక నీరత్నావళి మీకుఁ గంఠాభరణ మగుంగాక."

చేటి—అమ్మా! చారుదత్తుఁడుగారు మీపైఁ గోపగించెదరేమొ?

వసం—కోపింపఁబోరు; పో!

చేటి—(కైకొని) అయితే మీచిత్తము! (అనివెళ్ళి తిరిగివచ్చినది.)

చేటి— అమ్మా! ధూతాయమ్మగారిట్లని సెలవిచ్చినారు: "మావారు నీకుఁ బసదనముగా దయచేసిన దీనిని గైకొన నాకుఁ దగవుగాదు. నాప్రాణేశ్వరుఁడే నాకెక్కుడలేని యాభరణమని యెఱుఁగవలెను."

[ఇంతటఁ బిల్లవాని నాడించుచు రదనికవచ్చెడు.]

రద—రా! అబ్బాయీ! ఈబండితో ఆడుకొందముగానిరా!

పిల్ల— (ఏడుపుమొగముతో) రదనికా! ఈమట్టిబండితో నాకేమిపని? ఆ బంగరు బండినే తెచ్చియిమ్మీ!

రద— (నిర్వేదముతో నిట్టూర్చి) ఓఅబ్బాయీ! మనకు బంగారపు చేరము లెట్లు గల్గును? మీతండ్రిగారికిఁ దిరిగి యైశ్వర్యము కల్గుచోఁ బసింపుబండితో నాడుకోఁగలవులే?— ఇటు బిడ్డనాడించుదానను వసంతసేనగారి సమీపమునకుం గొంపోయెదను.— అమ్మా! దండాలు!

వసం—రదనికా! బాగున్నావా? ఈపిల్లఁ డెవ్వరివాఁడు? మేన నగలులేకున్నను మోముజాబిల్లిచే నాడెందము నానందపెట్టుచున్నాఁడుసుమా!

రద—ఈయన చారుదత్తునిగారి పుత్త్రుఁడు— రోహసేనుఁడని పేరు!

వసం—(చేతులుసాఁచి) ఇటురా! నాకొడుకా! నెమ్మేనానుకో! (అని తొడపయి నిడుకొని) వీనిరూపునందుఁ దండ్రిపోలిక లున్నవిసుమా!

రద— రూపులోనేగాదు శీలమునఁగూడ నట్టిఁడేయని తలంచెదను. ఈపిల్లనిం జారుదత్తుఁడుగారు పెంచుకొంచు వినోదించుచున్నారమ్మా!

వసం—సరే! పిల్లడిపుడేల ఏొచ్చువెట్టెడు?

రద— ఎందులకా? ఎదుటింటివారిపిల్లని బంగరుబండితోఁ

యదివాఁడు గొంపోవ దానినే తెమ్మనియేడ్వ నేనిదె మం

నమ్మా! తీసికొనక "రదనికా! ఇదినాకెందులకు? ఆబంగరుబ మని మారాము చేయుచున్నాఁడు చూడవమ్మా!

వసం—ఛీ! ఛీ! ఇంతపసివాఁడుగూడఁ బరసంపత్తిచేత సం

(అని జాలిపడి) అబ్బాయిగారూ! ఏడ్వఁబోకుండి! పైఁ

కొందురుగానిలెండి!

పిల్ల—రదనికా! ఈబిడ యెవ్వరు?

వసం — మీనాయనగారి గుణములచే నిర్జితయగు దాసినండి!

రద—అబ్బాయీ! నీకు తల్లి అవును!

పిల్ల— రదనికా! నాతో ఉళ్ళక్కి చెప్పెదవా? మాఅమ్మయయినచో ఈబిడకు సొమ్ము లెక్కడవచ్చును?

వసం— అబ్బాయీ! బుద్ధమూరిపెట్టుకొని యేమో అంచూన్నావు! జాలివేయుచున్నది. (నాట్యముతో నగలుదూసి చిన్నపుచ్చుకొని) ఇదిగో నీతల్లినైనాను జూడు! కనుక నీయలంకారమును గైకొని యిది పెట్టి బంగరు బండిని జేయించుకో!

పిల్ల — పో! పో! నేనుబుచ్చుకోను! నీవు ఏడ్చిపోవ్వూ?

వసం—(కన్నీరొలుక) అబ్బాయీ! నేనేమనుకోను! పో! ఆడుకో! బంగారపు బండిని జేయించుకోవయ్యా, అబ్బాయీ!

(పిల్లనిఁగొంచు రదనిక నిష్క్రమిం

[అంతట ముసుఁగుబండి గట్టుకొని చేటుఁడు ప్రవేంచినాఁడు.]

చేటు— రదనికా! రదనికా! వసంతసేనగారితో వెక్కలవాఁకిట మూసఁ కట్టియున్నదని మనవిచేయు!

రద— (ప్రవేశించి) అమ్మా! పక్షద్వారమందు ప్రవహణమాసజ్జమైనిలుచుని యుఁడుగోవర్ధమానకుఁడు మనవి చేయుమన్నాఁడు.

వసం— ముహూర్తపుసేపు నిలుమను! ఈలోఁగా నేను తలదువ్వుకొని సొ దొడుగుకొని వత్తును.

రద—(బైటికి వెళ్ళి) వర్ధమానక! ఒకముహూర్తమాగు! అమ్మగారును ఇదిగో ఉ రించుకొనుచున్నారు!

చేటు— ఓహోహో! అట్లయిన ఈలోపల నేనునుబోయి బండిలోనికి వి స్తరము గొనివచ్చెదను!— సరే? ఈయెద్దులు ముకుఁద్రాళ్ళనొచ్చి రేచ గదా!— కానీ బండితో నేవెళ్ళి మళ్ళివచ్చెదఁగాక! (అని చేటుఁడేగె.)

వసం— ఓసీ! బొట్టుపెట్టె ఏదే? తల దువ్వుకొందును! (అని కై సేసి కొంచున

[ఇంతట ముసుఁగుబండి యొక్కటి దోలుకొని స్థావరకుఁడను చేటుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

స్థా—రాజశ్యాలకుఁడగు సంస్థానుఁడు "స్థావరకుఁడా! బండికట్టుకొని పుష్ప డకమను జీర్ణోద్యానమునకు వడిగారమ్ము!" అనిగదా నన్నాజ్ఞాపించినా

కానీ! నేను నచ్చటికే వెళ్ళెదను! ఛో! ఛో! ఎహేయి! (సాగించుచునటు చూచి) ఏమియిది? ఊరిబండ్లు త్రోవమూసినవి! ఇప్పుడు నేనేమి చేయఁగలను? (సాటోపముగా) ఓయి! ఎవరయ్యా! తొలఁగుండి! తొలఁగుండి! (చెవియొగ్గి) ఏమందురయ్యా? ఇది ఎవ్వరిబండియనియా?— ఇది రాజశ్యాలకుఁడగు సంస్థానుని బండిసుండయ్యా! కనుక వడివడిగా దారియిండయ్యా! పోనిండయ్యా! (పాఱఁజూచి) ఇదెట్లు? ఎవఁడో ఒక్కఁడునన్ను సభికుఁడనుకొన్నట్లు తేఱఁజూచి జూదమాడి యోడి యీడనిబాడెడు నా నిండమునుంగిడి ప్రక్కకు సురుంగంజనియెను! వీఁడెవ్వఁడోగదా! పోనీ వాఁడెవ్వఁడైన నాకేమిజోలి? త్వరితముగాఁ బోయెదను! ఓరోరి! పల్లెటూళ్ళవాండ్రారా! తొలఁగుండి! తొలఁగుండి! ఏమంచున్నారూ? మూర్తపుసేఁపాగి చక్రము త్రిప్పిపెట్టుమనియా? నేనెవ్వరిననుకొన్నారు? రాజుగారి మఱఁదియైన సంస్థానుఁడుగారి బండిత్రోలువాఁడనుసుండి! నేనా మీకుఁ జక్రపరివర్తనము చేసిపెట్టెడువాఁడను?— పోనీ! గాపము! వీఁడొంటరిగాఁడు! నోరులేనివాఁడుగా నున్నాఁడు— ఈపని చేసి ...ెదను. ఈబండి చారుదత్తునిగారి వృక్షవాటికా పక్షద్వారముకడ నిదే చిటికలో వచ్చెదను! (అని బండినటు నిల్వఁబెట్టి) ఇదిగో నీకుఁ దోడు వచ్చితిని! (అని నిష్క్రమించెను.)

—అమ్మా! గాఁడ్ల తొడుగుచప్పుడువలె వినఁబడుచున్నదే? కాఁబట్టి బండి ...చ్చినదమ్మా?

—ఓసీ! లే—పద! నాడెందము తొందరపెట్టుచున్నది! తెక్కలతలుపుల వాఁకి దారిసూపు.

—రావమ్మా! రావమ్మా! ఇదే దారి.

—(కొన్నియడుగులువైచి) ఓసీ! నీవిఁక దిగఁబడు; ఆఁగు.

—అయితే—ఇఁకఁ బనివినియెదనమ్మా! (అని నిష్క్రమించెను.)

—(కుడికన్నదుర బండియెక్కి) అయ్యో! ఏమియిది? కుడికన్నదురుచున్నా... ...ు! చారుదత్తునిగారి దర్శనమ ట్లిదియు నశిమిత్త పవిత్రమగుఁగాక!

...కుఁడను చేటుఁడు— (ప్రవేశించి) బండ్లన్నిఁ దొలఁగించితిని. ఇఁకఁ బోయె...ు. (అనుచు నాట్యముతో బండియెక్కి యెడ్లనదలించి తనలో) బండి బరు...క్కనది! అయినను జక్రాలుద్రిప్పి యలసివచ్చిన నాకీబండి బరువుగాఁ దోఁచ... కానీ! పోయెదను. జో డెడ్లు! నడువుండి నడువుండి! ప్పా! ప్పా!

...) ఎవరెవ్వరురా వాఁకిటి కావలివాండ్రారా! మీమీ నియతగుల్మస్థానములం

దప్రమత్తులరై యుండునది? నేఁడు గోపాలదారకు(ఆర్యకు)ఁడు గుప్తిశాలను బగి
ల్చికొని గుప్తిపాలకునిం బొరివుచ్చి సంకెలయూడ్చుకొని విడివడి పాఱఁజొచ్చి
డు! వానిఁ బట్టుకొండి! పట్టుకొండి! (సపటాక్షేపముగా సంభ్రమించుచు సం
యెక్కకాఁజీరాడ ముసుఁగువైచుకొని యార్యకుఁడు పరుగెత్తుచున్నాఁడు.)

చేటు—(తనలో) ఏమి! నగరియందు మహాసంభ్రమము పొడమెను! కనుక వడిగా
వడిగొని నడిపెదను గా! (అని నిష్క్రమించెను.)

ఆర్యకు—గీ॥ రాజు చెఱదూఱిపాఱిన రాఁజికూర్చు
చేటువెతల నీర్వామిని దాఁటిదూఱి
కాలికొనగొల్సుకఁడు జీరుకాడిలాగఁ
గట్టువిడిపడి చెడు నేనుఁగట్టులైతి!

ఓయి వినుండి! సిద్ధాదేశమున భయపడి పాలకరాజు నన్ను గొల్లపల్లెనుండి
యీడుచుకొనివచ్చి చావుమని కటికచీఁకటి చెఱకొట్టులో గొలుసులం
పెట్టించెను. ప్రియసుహృదుఁడగు శర్విలకుని ప్రసాదముననందుండి కట్టూ
కొని యిదె జాఱి విడివడితిని. (కన్నీరు గార్చుచు)

తే॥ గీ॥ భాగ్యములు గల్మి నాతప్పె వన్యనాగ
మట్టులాతఁడు నం జెఱఁబెట్టుటకును?
దైవియగు సిద్ధిమీఱఁగఁ దరమెవరికి?
నృపుఁడు గమ్యుఁడు బలవంతు నెదురుటెట్లు?

కనుక మందభాగ్యుఁడ నే నెటువోదు? (విలోకించి) ఇదె యేసాధువుదో
మూయని తెక్కల వాఁకిలిగల లోఁగిలి.

తే॥ గీ॥ శిథిలగృహమిదికన గడెసెలలుజాఱెఁ
బాఱె బీటెలు గొప్పకవాటమబ్బ!
నిక్కమున కీకుటుంబియుఁ జిక్కుచిక్కు
దెసలఁబడెఁదోఁడు నాకు నదృష్టమునను॥

బట్టి యిందుఁజొచ్చి నిలఁబడియెదను.

(తెఱలో) భో. భో. ఎహోయి.

ఆర్య—(ఆకర్ణించి) అదిగో! ఏదో బండి యిందేవచ్చుచున్నది.

ఉ॥ ఉత్తమగోష్ఠి యానమయియుండునొ—టక్కరులెక్కరాని
నెత్తినిగూడుచూడఁ దరుణీజనులం గొనుచుండు బండియో!
పత్తనసత్తముల్ తిరుగుబండి బహిర్గతమే—యదృచ్ఛగా

నుత్తది యిత్తతిందొరికె నొండుదలంపక యిందునెక్కెదవ॥

(ఇంతట ముసుఁగుబండితోఁగూడఁ బ్రవేశించిన వర్ధమానకుఁడు తిరిగివచ్చి)

ఁడు— వహవా! బండిలోనికి నా స్తరణము దెచ్చితింగదా. రదనికా! వసంత సేనగారితో 'బండిపూసియున్నది. ఎక్కి పుష్పకరండక జీర్ణోద్యానమున కామె వెళ్ళవచ్చునని' మనవి చేయుము.

ఆర్యకుఁడు—(విని) ఇదిభోగపుఁజానబండి. ప్రోలివెలపటికిఁబోవునదియు. కానీ— ఎక్కెదను. (అని నిర్భయముగాఁ జేరెను.)

చేటు— (విని) ఏమీ? అందెలచప్పుడుగాదా? కనుక నామె యెక్కినది; అమ్మా! ఈరెండెడ్లును ముక్కుఁద్రాళ్ళు బెదురుగలవిగావున మీరు వెనుకతట్టుననే గూర్చుండుండి. (ఆర్యకుఁ డట్లుచేయుచున్నాఁడు.)

చేటు— కాలియదురున మొఱసెడు నందియలచప్పుడు చల్లారినది. బండిగూడ రువెక్కినది. కాఁబట్టి యిప్పటికి నామెయెక్కియే యుండవచ్చును. ఇఁక నడి ంచను. ఛో. ఛో. ఎహోయి. (అని సాఁగినాఁడు.)

కు— (ప్రవేశించి) ఒరే! ఎవఁడురావాఁడూ! జయూ! జయమానా! చంద ! మంగళా! పుష్పభద్రా! తక్కినవాండ్రారా!

నమ్మియిటు లూరకుండ్రే
దొమ్మినిప్రేపిల్లవాఁడు దూసుకపోఁగా
మమ్మేలు రాజుగారి మ
నమ్మునకుం దోడుబంధన మ్మూళ్చు చెటో?॥

రీ! తూరుపునఁ బ్రతోళద్వారముకడ నీవు నిలఁబడు — నీవు పడమటిగుమ్మమునొద్దఁ గాయుః— నీవా? దక్షిణపుదిక్కున—ఇఁక నీవుత్తరాన నిలు. ఈకోట గోడ ఎగఁబ్రాకి చందనునితోఁగూడి నేనును బరికించుచుందును. చందనకా! రావోయి! రావోయి! ఇట్లుపోదము!

— (సంభ్రాంతుఁడై ప్రవేశించి) ఓహోరి వీరకా! విశల్యా! భీమాంగదా! దండకాలా! దండశూరా! ఓరీతక్కినవాండ్రారా!

౩॥తె॥ లచ్చిరాజువీడి లాఁతికొలముఁజేరఁ
గోరుకొనని సుభటకోటులార!
బత్తిజో త్తిలంగ వడివడిగారండి!
చాకచక్యమొప్ప జతనపడుఁడి!

మరియు. క॥ తోఁటలలో సభలందును
బాఁటలలో నగరి గొల్లపాలెంబులలోఁ

బేఁట్లల వెదకుఁడి వానిని
మాటాడక పొదువుఁడి యనుమాన మొదవుచో॥

క॥ ఓహోరి యేమిచూపెదు?
వీరక! మరియేమి చెప్పుదు విస్రబ్ధముగా?
జారెనుగద చెఱలూడ్చుక
శూరుఁడెవఁడు గొల్లపిల్ల సురిఁగినఁదాఁచెన్?

క॥ ఎవనికిఁ జంద్రుఁడు నాల్గిట
నెవనికి భూమీతనూజుఁ డేనిటఁ గలఁడో
యెవనికి నాఱిటశుక్రుం
డెవని కెనిమిదింట సూర్యుఁడిపుడున్నాఁడో॥

క॥ చోరఁబడె నెవ్వనికి శనై
శ్చరుఁడో నవమమందు జన్మ షష్ఠమునందుం
గురుఁడో! చందనకుని యూ
పిరియుండ నతండు డాఁపఁ బ్రేపు టుడుతఁ దెగున్॥

వీర—ఓయీ! బంటూ! చందనకా!

క॥ కఱకఱ ప్రొద్దఱపొడ్వమిన
తఱినెవ్వఁడో గొల్లపల్లె తరిపిల్లఁడు వే
సుఱిఁగెను జందనకా! నా
వఱప్రలునీతోడు! గావు హరగతిఁ బఱచెన్॥

చేటు—భో! భో! ఎహోయి! ఎహోయి!

చంద—(చూచి) ఒరే! ఒరే! చూడు! చూడు!

తే॥గీ॥ ప్రవహణము పోవుఁగను మపవారితమయి
యర్గళము లేక యీ రాజమార్గ మధ్య
నీవు దీని విచారించి యెందెవండు
వనుపఁ జనుచున్నదో గూడుబండి యరయు.

వీర—(అవలోకించి) ఓరీ! ముసుఁగుబండివాఁడా! తోలఁబోకు! తోలఁబోకు! ఈ గూడుబండి యెవ్వరిది? ఇందెక్కినదెవ్వఁడు? ఎందేగెడు?

చేటు—ఈయూడంగులబండి చారుదత్తునిగారిది— ఇందువసంతసేన యెక్కినది— పుష్పకరండక జీర్ణోద్యానమునఁ గ్రీడింపఁ జారుదత్తునిగారికొఱ కేగుచున్నది!

వీర—(చందనకుం జేరఁజని) చారుదత్తునిగారి ప్రవహణము— ఇందారూఢ వసంత

సేన పుష్పకరండక జీర్ణోద్యానమునకుఁ గొంపోఁబడుచున్నది.— అని యీ ముసుఁగుబండివాఁడు చెప్పుచున్నాఁడు!

చంద—అయితే పోనీ!

వీర—అవలోకింపకుండనేనా?

చంద—మరేమి!

వీర—ఎవరిప్రత్యయముమీఁద?

చంద—చారుదత్తునిగారి నమ్మకముపై.

వీర— చారుదత్తుఁడుగా రెవ్వరు వసంతసేనయనఁగా నెవ్వరు లోఁజొచ్చి చూడకుండనే పోనిచ్చుటకు?

చంద— ఓయీ! చారుదత్తునిగారి నెఱుఁగవా? వసంతసేననైన నెఱుంగవుగా? వసంతసేనను జారుదత్తునిగారిని దెలియకుంటేని మింట వెన్నెలతోఁగూడిన చందురుంగూడఁ దెలియనివాఁడవేసుమా!

క॥ చాలును గుణారవిందుని
శీలమృగాంకుని విపన్నుఁ జేరి వెతల్ వే
త్రోలెడు నలుసంద్రంబుల
మూలపురతనంబు నెవఁడు పుడమి నెఱుఁగఁడో!

క॥ ఈ నగరిఁదిలకభూతము
లై నెగడెద రిర్వురెకడ యుర్వ్యుల్ ధర్మ
శ్రీనిలయ చారుదత్త వి
ధానుఁడు వసంతసేన తథ్యము తలఁపన్॥

వీర— అరే చందనకా!

క॥ ఎఱుఁగుదును జారుదత్తుని
నెఱుఁగుదును వసంతసేన నే మిక్కిలిగా—
మఱి రాచకర్జ మొనరిన
తఱి నెఱుఁగను జమ్మి నాదుతండ్రిని గూడన్॥

ఆర్యకు—(తనలో) వీఁడు నాకుఁ బూర్వవైరి— వీఁడో పూర్వబంధువు. కనుక నే—

తే॥గీ॥ ఒక్కకార్యంబునందు నియోగమొందు
నీయుభయులకు శీలములాయె వేఱు.
కటకటా! పెండ్లిలో వల్లకాటియందు
జ్వాలగాను హుతభుక్కుల జంటవలెను॥ [సశేషము.]

వా. వాసుదేవశాస్త్రి.

సత్యరాజా పూర్వదేశ యాత్రలు.

ద్వితీయభాగము.—లంకాద్వీపము.

మొదటి ప్రకరణము.

ఆఁడుమళయాళములో నాకు సిద్ధుఁడనుగ్రహించిన పసరుయొక్క మహిమచేత నడచివలసిన ప్రయాసము లేక మనోవేగమున గగనమార్గమునఁ బోయి క్షణకాలములో నేను లంకాద్వీపమున వాలితినని చెప్పియున్నానుగదా! హనుమద్దేవుని తరువాత నీకలి కాలములో మన పెద్దలెవ్వరును పురాణములలోఁ దక్క దర్శింపనోచుకోని లంకాద్వీపమును వాయుపథమునఁ బోయి చేరఁగలుగుటకు మన భరతఖండవాసులలో నెల్ల నేనే ప్రథముఁడనగుటచేత, ఇంతటి ఘనకార్యమును నిర్వహించిన యీ యుత్తమోత్తమ దినమును మహా పుణ్యదినమునుగా భావించి యేటేట మీరుత్సవము చేసికొనకమానరన్న దృఢవిశ్వాసమును బట్టి నేనక్కడ నడుగిడిన దినమును మీకు సరిగా త్రుటిలవలతో చెప్పుచున్నాను. సావధానచిత్తులరై గ్రహింపుఁడు. నేనా దేశములో కుడికాలు మోపిన పుణ్యకాలము హూణశకము ౧౮౭౩వ సంవత్సరము మార్చి నెల ౨౩వ తేది మధ్యాహ్నము మూఁడుగంటల రెండుమినిట్లు నాలుగు సెకనుల ముప్పాతిక మీఁద మూఁడు వీసముల కాలము. నేనా దేశమునందు వాలెడునప్పుడు సహితము మన దేశమందలి కాలజ్ఞులు తప్పుపట్టుటకవకాశము లేకుండ త్రోవలోనే యెడమకాలు ముడుచుకొని కుడికాలొక్కటియే భూమిమీఁదఁ బెట్టినాను. హూణపంచాంగములు లేని యీ దేశములో సంవత్సరమును మాసమును తిథియు సరిగా నెట్లు తెలిసికోఁగలిగితివని సూక్ష్మబుద్ధి లేనివారు కొందఱడుగవచ్చును. ఆఁడుమళయాళ దేశములో మూఁడుసంవత్సరముల రెండుమాసముల పందొమ్మిది దినము లుండుటచేత దానిని బట్టి లెక్కవేసిచూడఁగా, నేనక్కడ ప్రవేశించిన దినము సరిగా నేనిప్పుడు చెప్పినదే యయినట్టు తేలినది. అంతేకాక లంకానగరమునందు జ్యోతిశ్శాస్త్రవిద్వాంసు లనేకు లున్నందున వారినాశ్రయించి తరువాత కొంతకాలమునకు వారిచేత వేయించిన లెక్కనుబట్టికూడ రెండుమూఁడుదినము లెక్కువతక్కువగా నేను జెప్పిన తిథి సరియైనట్టు సిద్ధాంతమయినది. ఆ రెండుమూఁడుదినముల వ్యత్యాసమును లంకాద్వీపమునకును మన దేశమునకును గల కాలవ్యత్యాసమువలనను జ్యోతిశ్శాస్త్ర

సిద్ధాంత భేదములవలనను వచ్చినదగుటచేత మీ రాయల్పభేదమును పాటింపక కర్మానుష్ఠానమునకు నేను చెప్పిన దినమే సిద్ధాంతము చేసికొనుఁడు. శాలివాహన శకాది హిందూశకముల నన్నింటిని విడిచిపెట్టి హూణశకప్రకారముగా సంవత్సర పరిగణన మేలచేసితివని కొందఱు బుద్ధిమంతులు శంక చేయవచ్చును. దానికిని సమాధానము వినుఁడు. ఇప్పుడు మనభరతఖండమునం దంతటను వ్యాపించియున్న యింగ్లీషు పాఠశాలల మహత్త్వమువలన ముఖ్యపట్టణములయం దెల్లవారును తెలుఁగు సంవత్సరములును తెలుఁగు తిథులును మఱచియున్నారనియు, ఇప్పుడించుమించుగా కలినిషిద్ధముగా నంగీకరింపఁబడుచున్న సంధ్యావందనమును జేయు ఛాందసు లక్కడక్కడఁ గొందఱున్నను వారు సహితము "అస్మిన్ వర్తమాన వ్యావహారిక హూణమానేన ౧౮౮౩ సంవత్సరే, మార్చిమాసే, ౨౩ తిథౌ" అని సంధ్యావందనములో నింగ్లీషు తిథులనే వాడుచున్నారనియు, నే నక్కడిజ్యోతిష్కులవలననే యెఱిఁగినవాఁడ నగుటచేత మీకు సుబోధ మగుటకయి యింగ్లీషుతిథులను వాడితినే కాని నాకు తెలియక కాదు. ఈకలికాలమునందు సహితము జ్యోతిషమిట్లు ప్రత్యక్ష నిదర్శనముగా నున్నదికదా! లంకాద్వీపమునందు జ్యోతిశ్శాస్త్రమే ప్రబలియుండని పక్షమున, ద్వీపాంతరమునం దేకాకి నయియున్న నేను దూరదేశమునందలి మీస్థితిగతుల నెఱుఁగక తిథి మాస సంవత్సరాదులను మీకు దురవగాహమగునట్లు బార్హస్పత్యమానప్రకారముగా తెలిపియుందును. నాకింతటి దివ్యజ్ఞానము ప్రసాదించిన యో జ్యోతిశ్శాస్త్ర రాజమా! నీకు పదివేల నమస్కారములు. పశ్చిమఖండమునుండి హూణులు తెచ్చి విడుచుటచేత నిప్పుడు భరతఖండమునం దెల్లయెడలను పిశాచములవలె సంచరించుచున్న ప్రకృతిశాస్త్రములకు భయపడక నీవు మాదేశము నెప్పుడును విడువక మావారి హృదయపీఠముల నధిష్ఠించి రాజ్యము చేయుచుండుము. సంధ్యావందన విసర్జనకథనముచేత శాస్త్రోల్లంఘనము చేసినట్లు పామరులు భావింతురన్న భీతిచేత జ్యోతిశ్శాస్త్రమును బట్టి నేనెఱిఁగిన యీసత్యమును మనవారు కొందఱుపయికొప్పకోకపోయినను, మనస్సులలో నయిన సత్యమును గ్రహించి జ్యోతిషమును మునుపటికంటె నెక్కువగా గౌరవింతురని నమ్ముచున్నాను.

నేను లంకాద్వీపమును జేరినతరువాత నెటుపోదునాయని యాలోచించుచు క్షణకాల మొకమఱ్ఱిచెట్టు నీడను గూర్చున్నాను. మఱ్ఱిచెట్టని చెప్పఁగానే యది మనదేశపు మఱ్ఱిచెట్టువంటిదయని మీరనుకోవచ్చును. కాని యది యాకారమునందు మనమఱ్ఱిచెట్లనే పోలినను పరిమాణమునందు మాత్రము శతగుణము లధికమైనదిగా నున్నది. దానియాకులు మనదేశమునందలి తామరాకు లంత లేసియున్నవి;

దానిపండ్లు పెద్దతాటికాయలంతలేసి యున్నవి; చిన్నయూడలు నాకౌఁగిటి కడఁగినవి కావు; కొమ్మలారంభమైన మ్రానిప్రకాండముయొక్క యెత్తినూఱడుగులకంటె హెచ్చుగానున్నది; మ్రానియొక్క కైవారము సరిగా కొలవలేదుగాని నూఱడుగులకంటె నెక్కువగానే యున్నట్టు తోఁచినది; కొమ్మలు రెండుమూడు యోజనములదూరము వ్యాపించియున్నవి. చెట్టెంతయెత్తుండునోయని యాకాశము వంకఁ జూచితినిగాని నాదృష్టి వ్యాపించినంతవఱకు కొన కనఁబడలేదు. పయి వంకఁ జూచుచుండఁగా నొకకాకి కొమ్మలలోఁ గూరుచుండి కావుమని కూసినది. ఉరుమువలెనున్న దానికూఁత వినఁబడఁగానే నాగుండెలు పగిలిపోయినవి; దా రూపమును జూచినను నాభయము తక్కువకాలేదు. అది రూపమునందు గేదెదూడంతయున్నది. దానినిజూచి యేపక్షినన్నుగ నెత్తుకొనిపోవునోయని భయపడి ప్రాణరక్షణార్థమయి యొక యూడచాటునకుఁ బోయితిని. ఆవంకఁ జూడఁగానే యూడమీఁదఁ బ్రాఁకుచు రెండు కండచీమలు నాకంటఁబడినవి. అవి మనదేశమునందలి యెలుకలంతలేసి యున్నవి అవి కుట్టినపక్షమున యేనుఁగువంటి దృఢకాయుఁడ సహితము నిమిషములో పీనుగగుటకు సందేహముండదు. శివు నాజ్ఞలేనిది చీమ కుట్టదన్న లోకోక్తి యథార్థముగా నేను సమీపమునకుఁ బోయినను నన్నొక చీమయు కుట్టలేదు. అయినను వానిదర్శనమువలననైన భీతిచేతనే నాదేహమంతయు గాలిలోపెట్టిన దీపమువలె కంపింప మొదలుపెట్టినది. అప్పటి నాదురవస్థ నేమని చెప్పుకోను! దుత్తూరపక్షి పసరు కొంచె మక్కడ దొరకినపక్షమున మరల కాలిఁ రాచుకొని శీఘ్రముగాస్వదేశము చేరిప్రాణరక్షణము చేసికోవలెనన్న బుద్ధి పుట్టినది నేనెవ్వైపునఁ జూడ్కినిగిడ్చినను దుత్తూరపక్షి యొక్కమొక్కయినను చుట్టుపట్ల నెక్కడను చూపుమేర దూరములో నాదృష్టికి గోచరముకాలేదు. అప్పుడు మన పూర్వులు మహాబుద్ధిమంతులయి దూరదేశయాత్రలు నిషేధించిన దూరదృష్టియొక్క మహిమ నామనస్సునకు బోధపడి వారిసర్వజ్ఞత స్పష్టపడినది. ఆహా! మనపూర్వులను బోలిన ధీమంతు లిప్పుడున్నవారిలోను ముందు పుట్టఁబోవువారిలోను కూడ నుండరు. ఇప్పుడు మనపెద్దలబుద్ధిని మెచ్చుకొనుచు వారియందు పూజ్యతాబుద్ధి కలవాఁడనయి నాభాగ్యమింతేయని యెంచుకొని, పెద్దలు నిషేధించిన ద్వీపాంతరయానమునకు పూనిన పాపఫల మనుభవింపక తీఱదని నిశ్చయముచేసికొని, వగవడ వడఁకుచు ప్రాణములమీఁది యాశ వదులుకొని యీశ్వరనామస్మరణము చేకొనుచు, చెట్టుక్రింద నిలువఁబడి యుంటిని. ఇట్లుండఁగా గాలిచేత మఱ్ఱిపండొకటి నాకాలిసమీపమున తాలికుండ పగిలినట్లు బళ్ళున పగిలినది. ఈశ్వరకటాక్షము చేత,

పండు కొంచెము దూరముగా పడినదికాని నానెత్తిమీఁదనే పడినపక్షమున తల రెండు వ్రక్కలయి మీకీవృత్తాంతమును చెప్పువారులేక నేనీపాటి స్వర్గలోకమున పాఁతకాపునయి యుండియుందును. ఈ నా యాపదలకన్నిటికిని హూణులు వేసిన భూగోళశాస్త్రము మూలము. వారిశాస్త్రములను నేని నమ్మినవాఁడనగు ననువారు దేశములనుతిరిగి చూచివచ్చి సత్యము వ్రాసినారన్న విశ్వాసముచేత లంకయనఁగా వారుచెప్పినట్లు సింహళద్వీపమనియు, అక్కడ మనవంటి మనుష్యులే యున్నారనియు, వారువ్రాసినవ్రాఁతలు నమ్మి భ్రమపడి మోసపోయి యీ యాపదలను తెచ్చుకొన్నాను. కాని సత్యమునకు లంకయనఁగా సింహళద్వీపముకాదు సుఁడీ. అది వేఱు; ఇది వేఱు. ఈరెంటికిఁగల భేదమునుగూర్చి మీకు ముందు ప్రకరణమునందుఁ దెలిపెదను. మహారణ్యమధ్యమున నేనిట్లు భయభ్రాంతుఁడనయి యున్న సమయములో గోరుచుట్టుమీఁద రోకటిపోటుపడ్డట్టు మఱియొకవిపత్తుకూడ సంప్రాప్తమైనది. దిగ్భ్రమనొంది నేను దిక్కులు చూచుచుండఁగా నిరువదిముప్పది యడుగుల యెత్తుల నల్లని దిగంబర పురుషవిగ్రహ మొకటి నావంక నడిచి రానారంభించెను. ఆ ఘోరరూపము నాకంటఁబడఁగానే పురాణములలో వర్ణింపఁబడిన రాక్షసుల రూపములును కథలును స్మరణకువచ్చి యది తప్పక రాక్షసదేశమనియు, ఆక్రూరరాక్షసుఁడని నాఁటిసాయంకాల భోజనమునకు నేనే ప్రథమకబళము నగుదుననియు, తోఁచి నామనస్సులో నానావిధములైన యూహలుత్పన్నములు కానారంభించినవి. నేను కన్నులెత్తి యీ వికృతవిగ్రహమువంకఁ జూచునప్పటికి ముందుగా పెద్దగొడుగంతయున్న యాభీకరముఖమునందు నిప్పుబంతులవలెనున్న వెలగపండ్లంత లేసిమిడిగ్రుడ్లు రెండు నిప్పులుగ్రక్కుచుఁ గానఁబడినవి; అటుతరువాత మొసలినోరంత నోటిలో లికోఱలను మించియున్న తెల్లని వ్రేలెడేసిమునిపండ్లు భయంకరముగా కానఁబడి దృష్టిని మిఱుమిట్లు గొల్పినవి అంతట నేనా ఘోరాకారమును చూడలేక కన్నులు మూసికొన్నాను. కాటుకకొండవలె నడచివచ్చుచున్న యావిగ్రహము సమీపింపఁగానే నాదేహము నిలువునచెమర్చి కంపమెత్తినది; నాలుకతడఁబడి నోట మాట రాకపోయినది; భయపడి ప్రాణమెక్కడకు లేచిపోయినదో కాని దేహస్మృతి సహితము తప్పిపోయినది. ఆక్షణముననే నేను మూర్ఛలోమునిఁగి శవమువలెనయి మొదలునఱికిన వృక్షమువలె క్రిందపడిపోయినాను. అటుపిమ్మటనక్కడ నేమిజరగిన నాకు తెలియదు.

నాప్రాణము లెంతసేపటికి మరలవచ్చి నాబొందెలో చేరుకొన్నవో నేను నిశ్చయముగా చెప్పలేనుగాని యవి చేరినపిమ్మట నేను కన్నులువిచ్చి చూచునప్ప

టికి నేను మునుపున్నచోట లేక భూమి కిరువదియడుగుల యెత్తున చెట్టుక్రింద నాకగపడిన రాక్షసునియొక్క యొకయఱచేతిలో నున్నాను. వానియొక్క రెండవచేతి వ్రేళ్ళు రెండు నానడుమును చుట్టుకొనియున్నవి. నాతొడలకంటెను నెక్కువ లావుగా నున్న యావ్రేళ్ళనడుమ నడకొత్తులోని పోకలాగున నిఱుకుకొని బాధపడుచు పయివంకఁ జూచునప్పటికి వానిముఖమప్పుడు సమీపమున నాకు మఱింత స్పష్టముగాఁ గానఁబడినది. తెఱచియున్న వానినోరు పర్వతగుహవలె నున్నది; నాలుక గుహలోనుండి పయికివెడలుచున్న కొండచిలువవలెనున్నది; దంతము లాకొండచిలువను పట్టుకొనుటకయి చాలుపుగావచ్చి ముక్కులుచాచి క్రిందనుమీఁదను గుహాముఖమున నిలుచున్న గరుడపక్షులవలె నున్నవి ఆస్థితిచూచి నన్నప్పుడా రాక్షసుఁడు గుటుక్కున మ్రింగుటకయి నోర వ్రేసికొనఁబోవుచున్నాఁడని భావి ఆక్రూరకృత్యమును చూడలేక మొగము వెనుకప్రక్కకు త్రిప్పుకొన్నాను. మొగము త్రిప్పుకొనఁగానే ముల్లుపుచ్చి కొఱ్ఱడచినట్లు తొంటికంటెను ఘోరమైన వికృతరూపమొకటి నాకన్నులకు వెఱపుగొలుపుచు నా వెనుకతట్టున నిలువబడియున్నది. ఈక్రొత్తవిగ్రహము నాకఁటఁబడఁగానే నన్ను చేతిలోఁ బెట్టుకొనియున్న యారాక్షసవిగ్రహము దానిముందు కేవల శిశుప్రాయమయినది. మొదటి రాక్షసవిగ్రహమీనూతన రాక్షసవిగ్రహము మొలవద్దకయినను రాలేదు. మొదటి విగ్రహమునకంటె మూడంతలున్న యీవిగ్రహ మెంత పెద్దదిగా నుండునో దీని చదివెడివారే యూహించుకొవచ్చును. సమస్తావయవములును మొదటివిగ్రహము కున్నదానికంటె మూడేసిరెట్లున్నవి. ఆవిగ్రహముయొక్క మొగము చూడవలెనని నేను తలయెత్తితినిగాని దేవాలయములోని గాలిగోపురముయొక్క శిఖరమువలె నున్న యాతనిశిరస్సు తిన్నగా కంటికి కనఁబడినదికాదు. అడవిపందియొక్క వెన్నుమీఁది నిడుదవెంట్రుకలవలె నున్న యాతని కడుపుమీఁది నూగారు నడుమ నా దృష్టికడ్డమువచ్చి బెదరింపఁగా క్షణకాలము తొలఁగిపోయిన భయదేవత మరలవచ్చి నాహృదయములోఁ బ్రవేశించి నాకన్నులను మూఁతవేసినది; అంగముల నల్లలనాడి నది; మొగమును వెలవెలఁబాఱించినది; ప్రాణములనుబాఱఁదోలి శరీరము మరల వివశము చేసినది. ఇట్లు కొంతసేపు మరలమూర్ఛపోయి రెండవసా తెచ్చుకొని కన్నులువిచ్చి చూచునప్పటికి నేను మొదట ననుకొన్నట్లు పిన్నరాక్షసుని నోటిలోనికిఁబోక క్రిందికి భూమిమీఁదికి వచ్చి యున్న భూమిమీఁదనున్న నన్నాయిరువురు రాక్షసులును మోకాళ్ళమీఁ వంగి నాయవయవములను శోధించి చూచుచున్నారు. ఆసమయ

భూమిమీఁద నడువనారంభింపఁగా వారు సంతోషించి తమలో తామేమో చెప్పు
కొని నన్ను మరల చేతులతోఁబట్టి మనదేశమునందు పిల్లలు పక్షిపిల్లలను బుట్టలలోఁ
బెట్టుకొని తీసికొనిపోవునట్లు నన్ను తమబుట్టలలోఁ బెట్టుకొని మఱియొకయింటికిఁ
గొనిపోయి వాకిట బల్లమీఁదఁ గూరుచుండి చదువుకొనుచున్న మఱియొకరాక్షసుని
జూచి నమస్కరించి యాతనితో నేమేమోచెప్పి మెల్లగా నన్నాతనిబల్లమీఁదఁ
బెట్టిరి. అతఁడును నన్ను మొట్టమొదట తన చేతిలోనున్న పుస్తకముతో మెల్లగా
కదల్చిచూచి, కొంతసేపు నా మొగమువంకను చేతులవంకను వంగిచూచి యా
శ్చర్యపడి, పురుగును కఱచిపోవునేమోయని భయపడి మనము నేర్పుతో పట్టుకొను
మెల్లగా తనచేయి నావెనుకకుపోనిచ్చి సాహసించి చటుక్కున ముందఱివేళ్ళతో
డుము పట్టుకొని పయికెత్తి, వెల్లవెలికిలఁబట్టి మొగము చేరువను బెట్టుకొని
తసేపు నన్ను నిదానించిచూచి చిఱునవ్వునవ్వి, నన్ను మెల్లగా మరల బల్లమీఁదఁ
ను. కఱుతునో కుట్టుదునోయన్న భయముచేత నన్నతఁడు గట్టిగా పట్టుకొ
ందున వ్రేళ్ళయొత్తుడుచేత నా నడుమునలిగి తరువాత మూడు దినములవఱకును
నడుమునొప్పి పోయినదికాదు.

నన్ను మొట్టమొదట పత్తిచెట్టుక్రింద చూచినవాఁడు నాలుగేండ్ల ప్రాయము
ల బాలుఁడు. బాలుఁడైన హేతువుచేతనే యాపిల్లవాఁడు దిగంబరుఁడుగా
న్నాఁడుగాని యాలంకలోని కాపులందఱును పసములవారు కారు. అక్కడి
ద్దవాండ్రందఱును మనవలెనే తమకుతగిన వస్త్రములను ధరించుకొందురు. ఆబాలుఁ
డుకొనుటకయి యూరివెలుపలనున్న పత్తిచెట్టువద్దకువచ్చి నన్నుచూచి మూర్ఛ
యియున్నప్పుడు పసివాఁడగుటచేత నన్ను నిర్భయముగా పిల్లికూననువలె తన
ంటికి బట్టుకొనిపోయి నేను మూర్ఛతేఱునప్పటికి నన్ను తనతండ్రికి చూపుచుం
ను. అతఁడును నన్నాశ్చర్యపడిచూచి మనుష్యరూపమున నంత చిన్నజంతువున్న
ర్త యెప్పుడును విననందున, ఇటువంటి యద్భుతవస్తువును గొనిపోయి తనయజ
నునికి కానుకిచ్చుట యుక్తమనిభావించి, తత్క్షణమే కొనిపోయి యాతనికి సమ
ను. అతఁడును నారూపమును జూచి వింతపడి, అంతచిన్నదిగా నున్నను
పమగుటకు సందేహము లేదని నిశ్చయించి, అయినను లంకాద్వీపము
మియగుటచేత జ్యోతిష్కుల నడిగి మఱిసిద్ధాంతముచేయుట మంచిదని
లనిమిత్తము సేవకులను బంపెను. ముహూర్తగ్రంథములను, జాతక
ముద్రికగ్రంథములను చేతఁబట్టుకొని కొంచెము సేపటికి నలుగురు
చ్చిరి. అప్పుడతఁడు నన్నా కాలజ్ఞులకుచూపఁగా వారు నేనేజాతి

జంతువునో నిర్ధారణము చేయుటకై గ్రహగతులను విచారించియు శ్వాసలు పరీక్షించియు శకునములను జూచియు గణన వేయుటకారంభించిరి. ఆజ్యోతిష్కులలో నిద్దఱు మంచి పురాణవేత్తలు. మన దేశమునందువలెనే యాదేశమునందును పురాణములున్నవి. వారిలో నొకపురాణవేత్త కొంచెము సేపాలోచించియొకచోట కలియుగములో నేల ములగ చెట్లకు నిచ్చెనలు వేయునంతటి హ్రస్వాంగులుపుట్టుదురని చెప్పియున్నందున నట్టి వారిలో నేను ప్రథముఁడనని చెప్పెను. ఇంకొకపురాణవేత్త తనవ్రేలితో నన్ను కొలిచి వాలఖిల్యాదులని యొక తెగ మహర్షు లంగుష్ఠమాత్ర శరీరులుందురని పురాణములలోఁ జెప్పియున్నందున నేను వాలఖిల్యాదుల సంతతివాఁడనని చెప్పెను. ఇట్లుపురాణమార్గమున మాత్రమే కాక తరువాత నలుగురు సిద్ధాంతులును జ్యోతిష మార్గమునకూడ నాలోచించి నేనుమనుష్యుఁడనని యేకవాక్యముగాఁబలికిరి. క్రొత్తగా పోయినవానికి నీకు వారిసిద్ధాంతములన్నియు నెట్లు తెలిసినవని కొందఱు ప్రశ్న వేయ వచ్చును. నాకప్పుడా సంగతులేవియు తెలియనేలేదు. తరువాతఁ గొంతకాలము వారిదేశములోనుండి నేను వారిభాష నేర్చుకొన్నతరువాత నాకీసంగతు లన్నియు వారుచెప్పఁగా బోధపడినవి. వారిభాష కొన్ని దేశ్యపదములతోఁ గలిసియున్నను విశేషభాగము సంస్కృతపదములతో నిండియున్నది. అందుచేత మనభరతఖండనివాసులకు వారిభాష నేర్చుకొనుట మిక్కిలి సులభము. నేను వారిభాష నేర్చుకొన్నక్రమము చెప్పఁబూనుకొన్నచో మీకింపుగానుండకపోవచ్చునని యోచించి మీకావివరములు చెప్పక నేనుమూఁడుమాసములలో వారిభాష నొకవిధముగా మాటాడుటకు నేర్చుకొన్నానని మాత్రమువిన్నవించుచున్నాను. ఇట్టిస్వల్పాంశములనుగూర్చికూడ వివరములు వినవలెనని వేడుకపడువారు కొందఱున్న పక్షమున, వారు శ్రద్ధాళువులయి నాయొద్దకు వత్తురేని నేనుమర్త్యమువిడిచి వారికి సమస్తమును తనివిదీఱ వినిపించెదను.

రెండవ ప్రకరణము.

మొదటి ప్రకరణములో నేను జెప్పిన సత్యములను విన్నవారు నాసత్యసంధ
ంశయపడకపోయినను మనుష్యాశనుల దేశమునకుఁబోయి వ
క్క మనుష్యుఁ డెట్లు మనకీకథలను జెప్పుటకు

భక్షణమును మానుకొనుట. "వ్యాఘ్రము లెప్పుడయిన మాంసాశనము మాని వేయునా? స్వభావము చేత మర్త్యాశనులయిన దనుజులు మనుజ భోజనము త్యజించుట యెట్లు సంభవించును? ఈవార్తసత్యముగ నుండనేరదు." అని మనకర్మజ్యేష్ఠులయిన శ్రోత్రియలోకపాళి నామాటలు పూర్వపక్షము చేయఁ జూడవచ్చును అయినను సత్యమెప్పుడును సత్యమే యగును. సూర్యచంద్రాదుల గతులు తప్పినను తప్పవచ్చును గాని నానోటినుండి మాత్ర మసత్య మెప్పుడును రాదు. నేను సూర్యుఁడు పశ్చిమమున నుదయించి దక్షిణమున నస్తమించు నన్నను నామాట సత్యముకావలసినదే. నాయథార్థమును పరీక్షించుటకయి మీలో నెవ్వరయిన నీదేశమున కొక్కసారి నావెంట వచ్చినపక్షమున మీకు నాసత్యవాక్యధురీణత బట్టబయలగును. దానవులు మానవాశనతను మానుటకును కారణము లేకపోదు. దానికిని రెండు కారణములున్నవి. అందొకటి మనుష్యులు క్రమక్రమముగా హ్రస్వశరీరులగుచు వచ్చుటచేత నెందఱిని భక్షించినను నాక్కముద్దకయినను చాలకపోవుట. రెండవది విభీషణుఁడు లంకాధిపత్యము వహించి రాక్షసరాజయిన తరువాత శ్రీరాములవారి మీఁదఁగల భక్తిచేత నిఁక ముందు రాక్షసు లెవ్వరును మనుష్యభక్షణము చేయఁగూడదని శాసనము చేయుట. ఇప్పటికిని లంకారాజ్యమును విభీషణుఁడే యేలుచుండుటచేత రాజశాసనమును బట్టి రాక్షసులు మనుష్యాశనత్వమును విడిచిపెట్టి కామరూపులయినను మనుష్యసంచారముగల దేశములకుఁ బోవుట బొత్తిగా మానుకొన్నారు. నామాటయొక్క సత్యమును సిద్ధాంతపఱుచుటకయి మనదేశమునకిప్పుడు రాక్షసులు రాకుండుటయే ప్రత్యక్షనిదర్శనము కదా? విభీషణుఁ డిప్పుడు లంకారాజ్యము చేయుచున్నాఁడన్నమాట విన్నప్పుడు "త్రేతాయుగమునందు రాముని పరిజనుఁడైన విభీషణుని కాలమెక్కడ? ఈకలికాలమెక్కడ? అతఁడిప్పుడు లంక నేలుచుండుట యెక్కడ?" అని తెలియనివారు సందేహపడుదురేమో! తెలియనివారు తమమనస్సులలో నేమనుకొన్నను తెలిసినవారు మాత్రము విభీషణుఁడు చిరకాలజీవులలో నగ్రగణ్యుఁడని పురాణములవలన నెఱిఁగియుండుటచేత నేను చూచివచ్చి చెప్పిన యీసంగతిని గూర్చి యణుమాత్ర సందేహపడరు. ఈవిభీషణుఁడు రాజయి యున్న హేతువును బట్టియే లంక [illegible]
[illegible]నము కాదని వెనుకటి ప్రకరణమునందు వ్యాఖ్యానము చేసియున్న
[illegible] చేయఁబోవుచున్నాను. పట్టాభిషేక కాల[illegible]

...త రామాభాయి సరస్వతి. (౨౦-పుట శేషము.)

త... నత్యాదరముతో దనపుత్రిక కుదయముననే పాఠములను జెప్పచు వచ్చెను. రామాభాయి స్వాభావికముగా మిగుల ప్రతిభావంతురాలు గనుక బాల్యముననే సంస్కృతమును సులభముగా గ్రహింపగలిగెను.

అనంతశాస్త్రిగారి పెద్దకొమార్తెకు చిన్నవయసులోనే వివాహమయ్యెను. అందులకై యనంతశాస్త్రిగారు ఋణములోఁ దగులుకొని తద్విమోచనమునకుఁ బిత్రార్జిత భూములను విక్రయించెను. అందువలన నిలువ నీడయైనను లేక ఆయన పుణ్యతీర్థములకు యాత్రజేయ మొదలుపెట్టెను. రామాభాయికి తొమ్మిదిసంవత్సరముల వయస్సుమొదలు పదునాఱు వత్సరముల ప్రాయమువచ్చువఱకుఁ దల్లిదండ్రులు సంచారము చేయుచుండిరి. అప్పటివఱకు రామాభాయికి వివాహము కానేలేదు. తరువాత నెలపదునేనురోజులకు జననీజనకు లిద్దఱును లోకాంతరగతులైరి.

ఆసమయమునందు గుటుంబస్థితి మిగుల నిరాధారమై యుండుటచేత మూడుమైళ్ళ దూరములోనున్న యగ్నికొండకుఁ దల్లిగారి శవమును తీసికొనిపోవుటకు బ్రాహ్మణులు దొరకరైరి చివరకుఁ గరుణార్ద్రహృదయులైన యిద్దఱు బ్రాహ్మణుల సహాయముచే కృతజ్ఞులగు పుత్రికాపుత్రులు శవమును తీసికొనిపోయి యగ్నిసంస్కారముఁజేసి ఋణముక్తి జేసికొనిరి.

తల్లిదండ్రుల మరణానంతరము రామాభాయియు, ఆమెయన్నయును దేశాటనమునకుఁ గడంగి హిందూదేశమందలి ముఖ్యపట్టణములను సందర్శించి స్త్రీవిద్యనుగూర్చియు, చిన్నతనములో వివాహోత్పూర్వము అగ్రకులములందలి హిందూసుందరులకు సంస్కృతవిద్య గరపుట యావశ్యకమయిన సంగతినిగూర్చియు నుపన్యసించుచుఁ బ్రయాణముచేసి తుదకు కలకత్తానగరమును చేరిరి. పండిత రామాభాయిగారికి సంస్కృతభాషయందుగల ప్రజ్ఞావిశేషమునకును, గీర్వాణభాషయందామెచేయు నుపన్యాసములకును, ఆమెయొక్క వాగ్ధోరణికిని మిగుల మెచ్చి కలకత్తానగరమందు పండితులందఱును సభజేసి ఆసభకు రామాభాయిని రావించి యామెకు "సరస్వతి"యను బిరుదు నొసగిరి. ఇంతలో నామెసోదరుడు పరలోకగతుఁడాయెను. మరణకాలమునం దాయన తనసోదరి నొంటరిగా విడిచిపో... వచ్చెనుగదా యని విచారమునొంద మనల రక్షించుటకు సర్వేశ్వరుఁ... దిక్కైవ్వరున్నారని యోదార్చి శాంతినొందించెను. సోదరుని రామాభాయి పరమేశ్వరుని సదా ధ్యానించుచు చింతదక్కి... డెను.

రామాభాయికిఁ బదునాలేండ్లవఱకు ...

జ్ఞానాభివృద్ధి నొందినవెనుక సర్వకళాశాలా పరీక్షలందుఁ గృతార్థ హైకోర్టులో న్యాయవాదిగా నున్న విపినవిహారి మేధావి (Behari Medhave M. A. & B. L.) యను నొక బ్రహ్మసమాజమతస్థుఁడగు వంగదేశపు బ్రాహ్మణుని వివాహమాడెను. వారిరువురకు హిందూమతమందుగాని క్రైస్తవ మతమందుగాని నమ్మకము లేకపోవుటచే బ్రాహ్మధర్మ వివాహశాసనప్రకారము వారి వివాహము నెఱవేర్చఁబడెను. వివాహమయిన ౧౯ మాసములకే యామెభర్త పరలోకప్రాప్తి నొందెను. సహింపరాని దుఃఖసముద్రములో మునిగియున్నప్పుడుకూడ ఈశ్వరునియందే భక్తివిశ్వాసములు స్థిరపరచుకొని ఆర్తిహరుఁడగు పరమేశ్వరుని యందే మనస్సు నిలిపియుండెను. దంపతులిద్దఱు నతిప్రేమతో గోరిన పుత్రికారత్న మామెకు గలిగినందువలన నాబాలికకు 'మనోరమ'యని సార్థకనామ మొసగిరి.

భర్తృహీనయైన రామాభాయి దుఃఖమును ప్రశాంతినొందించి దేశాభివృద్ధికిఁ బాటుపడుటయే నిజమైన భగవత్సేవయని యెఱింగి, హిందూదేశమందలి యనర్థకములన్నిటికి మూలకారణమగు హిందూసుందరుల దుర్దశను తనశక్తికొలఁది తొలఁగించుటకు నుపన్యాసము లిచ్చుచు స్త్రీలస్థితిని బాగుపరచుటకు నామె యేర్ప న పద్ధతులన్నియు శాస్త్రసమ్మతములగునట్లు శ్రద్ధవహించియుండెను. ఇంతటితో తృప్తినొందక రామాభాయిసరస్వతి స్త్రీవిద్య నెలకొల్పుటకును, అతిబాల్యవివాహములను నిరుత్సాహ పరచుటకును పూనాపట్టణమందు 'ఆర్యమహిళా సమాజము'ను పేర నొక స్త్రీ సభ నేర్పరుచుటయే కాక బొంబయి రాజ్యమునందక్కడక్కడ సమాజముల నేర్పరచెను. సరస్వతి యని యపరనామము నొందిన యామె శ్రావ్యస్వరములతో దేశక్షేమమును గూర్చి ముచ్చటించునప్పు డెవ్వరు సిగ్గుమాలి ఆమెకు దోడ్పడకయుందురు?

స్త్రీల విద్యాభివృద్ధి చేయుటకు ముందు తాను విశేషముగా విద్య నేర్చుకొనవలయునని తెలిసికొని, రామాభాయి తనకొమార్తెతో గూడ నింగ్లాండునకుఁ బోయెను. అప్పటి కామెకు నాంగ్లేయభాషయందు బరిచయము లేదు. కుశాగ్రబుద్ధి

గు తన్నారీమణి శీఘ్రకాలములో నాభాషయందసమానపాండిత్యము సంపా

ఇంగ్లాండు పోవువర కామెకు క్రైస్తవ మతమునందు నమ్మకము

ఆదేశమున బ్రవేశించినది మొదలు క్రైస్తవస్త్రీల బోధవలన నాక

మతమునందు నమ్మకము వృద్ధియై ౧౮౮౩వ సంవత్సరమున

గూడ జ్ఞానస్నాన మాచరించిరి. ఆమరుసటి వత్సరమున

ు రామాభాయి సంస్కృతోపాధ్యాయ పదము

హేరంబకాయ చలితామిత మౌనికదంబకాయ హే
నందనాయ జగదర్పిత సంతతవందనాయ నీ
లాంబుధరోపమాన సముదగ్ర తనుద్యుతి హారిణే నమ
శ్శంబరవైరిణే యనుచుఁ జాగిలి మ్రొక్కి నుతి చిరందఱున్.— ఆ. ౩.

మ॥ చని యవ్విప్రవరుండు గాంచె నెదురన్ జంబీర మందార చం
దనమాకంద కదంబ నింబ వకుళ ద్రాక్షాలతాధారమున్
ఘనకంఠీరవ ఘోరవేభ హరిణీ గంధర్వ సంచారమున్
మునిసందోహ విహారమున్ మధుఝురీపూరంబుఁ గాంతారమున్.— ఆ. ౪.

ఉ॥ కొమ్ము చలింప నిద్దపు మొగంబునఁ జెమ్మటముంపఁ గంకణ
ధ్వానము లింపు నింపఁ గరతాళగతు ల్పచరింప హారముల్
పూని నటింప నూర్పు సొలపు న్వలి తెమ్మెర లంకురింపఁగాఁ
జానయొకర్తు రుక్మిణికి సంపఁగె నూనెఁ దలంటె నేర్పునన్.— ఆ. ౫.

శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన కుశచరిత్రము:— మ-రా-శ్రీ మచ్చ- వేంకటరాయకవిచే రచియింపఁబడి యముద్రితగ్రంథచింతామణి పత్రికాధిపతులగు బ్రహ్మశ్రీ పూండ్ల రామకృష్ణయ్యగారిచే వ్రాయఁబడిన పీఠికతో ముద్రింపఁబడిన యీగ్రంథము మాకార్యస్థానము చేరినది. అచ్చతెనుఁగున గ్రంథములు రచించుటయే మిక్కిలి కష్టము. అందుపైని నిరోష్ఠ్యనియమముతోఁ జేయుట మఱింతకష్టము. ఇన్ని నియమములతోఁ జేయఁబడిన పుస్తకములంత్త రసవంతములుగా నుండనేరవు. అయినను కవి కష్టపడి యీగ్రంథమును సాధ్యమైనంత రసవంతముగానే విరచించియున్నాఁడు. ఇటువంటి నిర్బంధములతోఁ గూడిన కవితాధార ధారాళముగా ప్రవహించుట కవకాశముండదుగాన, ముందీకవి తనసామర్థ్యమును జూపుటకే కాక జనోపయుక్తముగా కూడ నుండునట్లు పద్యకావ్యములను రచింపఁబూనునని నమ్ముచున్నాము. కవినేర్పును జూపుటకయి గ్రంథమునుండి రెండుపద్యముల నుదాహరించుచున్నాము:—

ఉ॥ ఇంతియొకర్తు చెండాగల యెత్తులుగూర్చుచు నేగితేఁ జా
నెంతయుఁ జూచుచుండె నిను నిచ్చఁగను గొనుంతఁ జిల్కరా
తింతయుఁ గొంకకీ చిలుకు లేసి సుంగడు నేఁచ సాగె నం
చంతటఁ జాటు నయ్యలుఁగులాతఁడు చూడఁగఁ దెచ్చె చెన్నునన్.

ఉ॥ తేరుననుండి తేరడఁగఁ దేజికిఁ దార్కొని తేజియాల్గిన్
గారుఁగడంక నెక్కి యలగారు నడంగును నేలనిల్చి చె
న్నారఁగ నల్లు లేయుచును నల్గుబుడిందుడు జోమల్లా
నేరుచుఁ గాలఁ గేల జగిజేరలఁ గోరలఁ జెసి ర

ప్ర క ట న.

మాకార్యస్థానమున కనేకగ్రంథములు పత్రికలు మొదలగునవి విమర్శ నిమిత్తము వచ్చియున్నను, వానిపైని మాయభిప్రాయములను ప్రకటించుట కీసంచికలో స్థలము చాలనందున ముందుసంచికలయందు క్రమక్రమముగా ప్రచురించు చుందుము.

ధూమశకటప్రశంసా.

శ్లో॥ విశ్వంభరా భరసముద్ధరణావతీర్ణ
శ్ర్యానందదంతి విభునామణిచక్రపాణౌ।
క్షోణీమవత్య ముముపైతి జవేననూనం పక్షీశ్వర స్సపదిధూమరథావతారః॥

శ్లో॥ ప్రాతర్విధీ న్పరిసమాప్య శుచిస్సమస్తా నాచమ్య నిర్మలజలా న్యనిలం నిరుంధన్।
తూర్ణంతితీర్షు రవనీం విధివన్నిజాగ్నీ నాధాయయధూమరథయోగివరః ప్రయాతి॥

శ్లో॥ ఉత్థాయపూర్వగిరిశృంగతటాన్మహాత్మా భాస్వాన్యదా వ్రజతిపశ్చిమమద్రిశృంగం।
ప్రస్పర్థయేవసమయే సమఏవయాతి సేతోర్హి ధూమశకటంనికటంహిమాద్రేః॥

శ్లో॥ అహ్నాయ జహ్నుతనయాది నదీర్వరేణ్యాః పుణ్యాయపాప సమితేర్ధమనాయ పుంసాం। సంనాయయన్పథి పథిప్రథయన్ ప్రథాంస్వాం వహ్నిప్రణున్న శకటః ప్రకటోభ్యుపైతి॥ ౪॥

శ్లో॥ గర్జన్కటుప్రజనయన్ పృథురోమహర్షం రుధ్వాపథిః పథికవస్తుసమాహరన్ ద్రాక్। ఊష్మప్రపూర పరివర్ధిత తీవ్రవేగ స్సంయాతిధూర్త ఇవధూమరథః పృథివ్యాం॥ ౫॥

శ్లో॥ జంఝామరుత్కిముసుధాహరణాయగచ్ఛ ద్రక్తచ్ఛదఃకిమథవామథనాయవార్ధేః।
రామేరితోగ్నివిశిఖఃకిమురోషముక్త స్సంభావ్యతె భువిజనైరితి ధూమయానం॥౬

శ్లో॥ శ్రాంతాత్మనాం పథినృణా మనిశప్రయాణై స్సాక్షాద్విమానమపరం భువిధూమయానం। ఆసేతుసీతనగమధ్య ధరాప్రభూత వస్తూచ్చయోద్వహనధుర్య మిదం విభాతి॥ ౭॥

సార్వంపరీక్షి దవనీపతిపుత్రసత్ర ప్రస్తోనుతక్షక సరీసృపనాథఏషః। ప్రాంత్య
గతిజవా దుపయాతిభూమిం నాగలయాదితిమతిం తనుతేజనానాం॥ ౮॥

తసమయే భగవత్కులీన శ్రీరామమూర్తికవినా రచితంమదాయః।
ధూమరథానుషక్తం దేశీకృపాంసలభతేపిచయోగిభావం॥

శ్రీ విజయనగరము. భాగవతుల - రామమూర్తిశాస్త్రి.